ప్రజాశక్తి

గురువారం 2 అక్టోబర్ 2025 1

అనంతపురం శ్రీ సత్యసాయి



దసరా పండుగ వచ్చిందంటే పల్లెలు, పట్టణాల్లో ఎక్కడ చూసినా సందడి ఉండేది. ప్రతి ఇంటా పండుగ శోభ కన్పించేది. కుటుంబ సభ్యులందరూ ఒక చోట చేరి పండుగను ఎంతో సంబరంగా, ఉత్సాహంగా చేసుకునే వారు. ఈ సంతోషం అంతా గతంగా మారింది. పేద, మధ్య తరగతి ప్రజల ఆర్థిక ఇబ్బందులతో పండుగ శోభను కోల్పోతోంది. సామాన్యులు, పేదలు ఆర్థిక సమస్యల నడుమ పండుగను ఉన్నకాడికి జరుపుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈ ఏడాది దసర పండుగ సంబరం నామమాత్రంగానే కన్పిస్తోంది.

తగ్గిన దసరా సందడి..!

ఆర్థిక ఇక్కట్లలో మొక్కుబడిగా పండుగ

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

దసరా పండుగ ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో చేసుకుంటారు. ఉద్యోగ, వ్యాపార రిత్యా ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారు, ఇతర ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులు సెలవులు నేపథ్యంలో వారి స్వగ్రామానికి వెళ్తారు. దీంతో పల్లెలకు కొత్తపాత వ్యక్తుల రాక నేపథ్యంలో సందడి కన్పిస్తుంది. గతేడాది లాగానే ఈఏడాది మిగతా 3లో



90శాతం సబ్సిడీతో పప్పుశనగ విత్తనాలు ఇవ్వాలి

ప్రజాశక్తి-యల్లనూరు

రబీ సీజన్‌లో 90శాతం సబ్సిడీతో రైతులకు పప్పుశనగ విత్తనాలు పంపిణీ చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారులకు బుధవారం కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల రంగయ్య, మండల కార్యదర్శి గాలి రమేష్‌లు యల్లనూరు, పుట్లూరు మండలాలతో పాటు జిల్లా వ్యాప్తంగా 50 వేల ఎకరాలకు పైగా సాగుచేసే పప్పుశనగ పంట విత్తనలు 90శాతం సబ్సిడీతో ఎకరాకు 50 కిలోలు ఇవ్వాలన్నారు. రైతు సేవ కేంద్రాలు, సొసైటీల ద్వారా ఇస్తున్న యూరియాను ముందస్తుగా ప్రకటన చేసి పంపిణీ చేయాలన్నారు. యల్లనూరు మండల కేంద్రంలో మురుగుకాలువ వ్యవస్థను మెరుగు పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఓబులేసు, సూర్యనారాయణ, అలివేలమ్మ, అసితమ్మ పాల్గొన్నారు.

అందరికీ సూపర్-6 లబ్ధి

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

అర్హులందరికీ సూపర్-6 పథకాల లబ్ధిని చేకూరుస్తున్నట్లు ఎంపీపీ దాసరి సునీత, స్పెషల్ ఆఫీసర్ శ్రీదేవి తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని బుధవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో పేదలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో సదాశివమ్, ఏవో హనుమంత రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులు, నాయకులు బుల్లె నారాయణస్వామి పాల్గొన్నారు.

శిక్షణకు తప్పనిసరిగా హాజరు కావాలి : డిఇఒ

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

మెగా డీఎస్సీలో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు ఈ నెల 3 నుంచి 10వ తేదీ వరకూ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిఇఒ ప్రసాద్‌బాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. శిక్షణ తరగతులు ఉదయం 7 గంటలకు ప్రారంభమవుతాయని, అభ్యర్థులు వెంట ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్, నియామక పత్రాలు, అవసరమైన మందులు, దుప్పట్లు తదితర వస్తువులు తెచ్చుకోవాలన్నారు. బుక్కరాయసముద్రం మండలంలోని విజయ భారతి బి.ఎడ్ కళాశాలలో 250 మందికి, అదే మండల పరిధిలో కొర్రపాడు గ్రామంలోని ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో 147 మందికి, ఎస్‌కేయు రోడ్డులో ఆకుతోటపల్లి వద్ద గల వివేకానంద జూనియర్ కళాశాల సెంటర్-1లో 164 మందికి, సెంటర్-2లో 200 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ కేంద్రాలను కలెక్టర్ ఓ.ఆనంద్‌తో కలిసి బుధవారం పరిశీలించామన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికే పాఠశాల కేటాయింపు నియామక పత్రం అందజేస్తామన్నారు. ఎంపికైన ప్రతి డీఎస్సీ అభ్యర్థి ఈ శిక్షణకు కచ్చితంగా హాజరుకావాలని తెలిపారు.

గ్రామాల్లో చిచ్చుపెట్టొద్దు : వైసిపి

ప్రజాశక్తి-కుందుర్పి

కొందరు టిడిపి నాయకులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో చిచ్చు పెట్టాలని చూస్తున్నారని వైసిపి తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షులు తిప్పేస్వామి విమర్శించారు. ఆ పార్టీ మండల కన్వీనర్ హనుమంతరాయుడు నివాసంలో బుధవారం వైసిపి నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మండలంలోని జంబుగుంపల గ్రామంలో వ్యవసాయ పొలా రస్తా విషయంలో ఇటీవల ఒకే సామాజిక వర్గానికి చెందిన వారి మధ్య గొడవలు జరిగాయన్నారు. టిడిపి నాయకుడు హనుమంతరాయుడు మహిళపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో ఎస్సీ కార్యాలయంలో సైతం ఫిర్యాదు చేశారన్నారు. అయితే ఆ వ్యక్తి మాజీ ఎంపి తలారి రంగయ్యపై అనుచిత, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. మీ సవాళ్లను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని, లేకపోతే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపిపి కమల నాగరాజు, సర్పంచులు గంగాధర్, అతావుల్లా, నాయకులు పాలాక్షి, మఠం భీమప్ప, లింగప్ప, హనుమేష్, ఈ.రాము, ఓబుళపతి, రాజ్ కుమార్, ఈరన్న, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆస్తిపై చట్టపరమైన అభిప్రాయం అవసరం

కొనుగోలుకు ముందే ఈసీ కోరాలి - ఎపి హైకోర్టు న్యాయవాది ఎస్.సుభహాన్

ఎస్.సుభహాన్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ప్రతి యజమానికి తన ఆస్తిపై చట్టపరమైన అభిప్రాయం (ప్రాపర్టీ లీగల్ ఓపీనియన్) కలిగి ఉండాలని, అప్పుడే తమ ఆస్తిని రక్షించుకోగలుగుతారని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది ఎస్.సుభహాన్ తెలిపారు. సమాజంలో ఎదురవుతున్న భూ సమస్యలు, భూ మోసాలు, ఆస్తి పరిరక్షణకు సంబంధించిన చట్టాలపై బుధవారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. ఒక ఆస్తికి సంబంధించిన టైటిల్, యాజమాన్య హక్కులు, చట్టబద్ధత, అందులో రిస్కులపై అనుభవజ్ఞుడైన న్యాయవాది(న్యాయ నిపుణుడు) పరిశీలించి ఇచ్చే నివేదిక.. ఆస్తిపై చట్టపరమైన అభిప్రాయం అన్నారు. ఆస్తి కొనుగోలు, అమ్మకం, లీజు లేదా పెట్టుబడి వంటి లావాదేవీల్లో ఏదైనా చట్టపరమైన సమస్యలు లేదా వివాదాలు తలెత్తకుండా నివారించడానికి, భవిష్యత్తులో వచ్చే ఇబ్బందుల నుంచి రక్షించుకోవడానికి ఈ అభిప్రాయం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఆస్తికి స్పష్టమైన, సురక్షితమైన టైటిల్(యాజమాన్య హక్కు) ఉందో లేదో నిర్ధారించడానికి టైటిల్ వెరిఫికేషన్ చేసుకోవాలి. ఆస్తికి సంబంధించి భవిష్యత్తులో చట్టపరమైన సమస్యలు, వివాదాలు, లేదా ఇబ్బందులు వచ్చే అవకాశాలను గుర్తించాలి. ఆస్తి సురక్షితమైనదా కాదా అని తెలుసుకుని పెట్టుబడి పెట్టాలి. చట్టపరమైన అభిప్రాయం తీసుకోవడం వల్ల అనైతిక పద్ధతులకు పాల్పడే వ్యక్తుల బారి నుంచి బయటపడవచ్చు.

అభిప్రాయం ఎవరు ఇస్తారు?

స్థిరాస్తుల వ్యవహారాల్లో అనుభవం ఉన్న న్యాయవాదులు లేదా రియల్ ఎస్టేట్ రంగంలోని న్యాయ నిపుణులు ఆస్తికి సంబంధించిన పత్రాలు, ఒప్పందాలు, టైటిల్ డీడ్‌లు, ప్రభుత్వ రికార్డులను పరిశీలించి అభిప్రాయం ఇస్తారు.

డబుల్ రిజిస్ట్రేషన్ ఫ్రాడ్ అంటే..

ఒకే ఆస్తిని(భూమి లేదా ఇతర ఆస్తి) మోసం ద్వారా రెండు లేదా అంతకంటే ఎక్కువ సార్లు వేర్వేరు వ్యక్తులకు అమ్మడం. ఇది ఒకరిని మోసం చేయడానికి ఉపయోగించే ఒక నేరం, ఇందులో అసలు యజమాని లేదా విక్రేత దొంగ పత్రాలను సృష్టించడం ద్వారా లేదా అధికార దుర్వినియోగం చేయడం ద్వారా ఈ మోసాన్ని చేస్తారు. ఈ ఫ్రాడ్‌ను గుర్తించడానికి ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్ (ఈసీ)పొందడం, స్థానిక రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆస్తిని తనిఖీ చేయడం ద్వారా తెలుసుకోవచ్చు.

డబుల్ రిజిస్ట్రేషన్ జరిగితే ఏమి చేయాలి?

మీరు కొనుగోలు చేసిన రెండవ సేల్ డీడ్ చెల్లదని ప్రకటించడానికి కోర్టులో దావా వేయవచ్చు. మోసం చేసిన విక్రేతపై క్రిమినల్ కేసు నమోదు చేయడానికి కూడా కోర్టును ఆశ్రయించవచ్చు. ఆస్తిని కొనుగోలు చేసే ముందు ఎల్లప్పుడూ ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్‌ను (ఈసీ) తప్పనిసరిగా పొందాలి. ఆస్తికి సంబంధించిన అన్ని పత్రాలను జాగ్రత్తగా పరిశీలించి, అధికారిక తనిఖీ చేయించాలి. ఒక అనుభవజ్ఞుడైన న్యాయవాది సహాయం తీసుకోవాలి.

కలెక్టర్‌కు బొకే అందిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

ఇటీవల జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఓ.ఆనంద్‌ను బుధవారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అనంతపురంలోని కలెక్టరేట్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే ముందుగా కలెక్టర్‌కు పూలబొకే ఇచ్చి శాలువాతో సన్మానించి అభినందించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పరిస్థితులను కలెక్టర్‌కు వివరించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రధానంగా పేదల అవసరాలను గుర్తించి పరిష్కరించాలని విన్నవించారు.

పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

సెట్టూరు : మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. వైసిపి పాలనలో ప్రజలు, టిడిపి శ్రేణులను కక్ష సాధింపులకు గురి చేయగా తాము అందరి క్షేమం, అభివృద్ధి కోసం పని చేస్తున్నామన్నారు. ప్రజలకు ఎమ్మెల్యే దసరా, దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

జన ఔషధీ మందులను సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే

రాయదుర్గం : కేంద్ర ప్రభుత్వ సహకారంతో పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన జన ఔషధీ మందుల దుకాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రధానమంత్రి జన ఔషధీ మందుల దుకాణాన్ని బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలు చౌక ధరలకు లభించే జనరిక్ మందుల సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ మెర్సీ జ్ఞానసుధ, ఆసుపత్రి అభివృద్ధి సలహా కమిటీ సభ్యులు జయంతి సురేష్ కుమార్, సంపత్‌కుమారి, దుకాణం నిర్వాహకులు రామాంజనేయులుచౌదరి, టిడిపి పట్టణ అధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దండి

నూతన ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే కాలవ

ప్రజాశక్తి-రాయదుర్గం

విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. కూటమి ప్రభుత్వం ఏటా డీఎస్సీ నిర్వహిస్తుందన్నారు. మెగా డీఎస్సీలో ఎంపికైన నూతన ఉపాధ్యాయులకు బుధవారం పట్టణంలోని స్వకులసాలి సమాజ సత్రంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ముందుగా నూతన ఉపాధ్యాయులను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 54 మంది ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం హర్షణీయమన్నారు. అందులో 28 మంది తాను దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ కార్యక్రమంలో శిక్షణ పొంది డీఎస్సీ పరీక్షల్లో ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు. ఉపాధ్యాయులుగా ఎక్కడ పనిచేసినా విన్సెంట్ ఫెర్రర్ వలే సేవ చేయడానికి ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు హనుమంతరెడ్డి, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పురుషోత్తం, వెంకటరమణస్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటేశులు, టిడిపి నాయకులు కృష్ణమూర్తి, హనుమంతు, నాగరాజు, భారతి, ప్రశాంతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎంపిక అభ్యర్థులకు జ్ఞాపికను అందిస్తున్న కాలవ

వృద్ధుల సంరక్షణ అందరి బాధ్యత

ప్రపంచ వృద్ధుల దినోత్సవంలో ప్రముఖులు

విజయసాయిని సన్మానిస్తున్న మాజీ మేయర్ స్వరూప

అనంతపురం : వృద్ధాప్యంలో తల్లిదండ్రులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రముఖంగా వారి పిల్లలపై ఉంటుందని, అలాగే సమాజం కూడా వారి సంరక్షణకు తమ వంతు బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని మాజీ మేయర్ స్వరూప, కొనకొండ్ల రాజేష్ తెలిపారు. 'ప్రపంచ వృద్ధుల దినోత్సవం' పురస్కరించుకుని బుధవారం జిల్లా దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఆపద్బాంధవుల సహాయ సేవ సంఘం, సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో సమకూర్చిన చీరలు, నిత్యావసర సరుకులు, ఆశ్రమాలకు అవసరమైన వస్తువులను పంపిణీ చేశారు. ఆపద్బంధు సేవా సంస్థ ఉపాధ్యక్షులు శంకరప్ప అధ్యక్షతన నగరంలోని గుల్జార్‌పేటలో ఉన్న వాసవీభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వృద్ధుల సమస్యలపై కూడా చర్చించారు. అతిథులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రేమ, సానుభూతి, మానవతా దృక్పథంతో ఉండాల న్నారు. ముఖ్యంగా వృద్ధులకు చేయూతనివ్వాలన్నారు. అనంతరం వృద్ధులకు దుస్తులు, దుప్పట్లు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయసాయి కుమార్, ఎజిఎస్ఆర్ సంస్థ ప్రమీలరెడ్డిని అతిథులు సన్మానించారు. కార్యక్రమంలో ఆపద్బంధు సేవా సంస్థ కార్యదర్శి నర్సిపల్లి నాగభూషణం, అధ్యక్షుడు పరుచూరి సూర్యప్రకాష్, రైతు సంఘం నాయకుడు శ్రీనివాసరెడ్డి, రాఘవ, న్యాయవాది రామ్‌కుమార్, సత్యారాం పాల్గొన్నారు.

పామిడి : వృద్ధులను నిర్లక్ష్యం చేయరాదని, వారి బాగోగులను పిల్లలే చూసుకోవాలని డీఎల్‌డీఓ విజయలక్ష్మి, ఆర్డీవో శ్రీనివాసులు సూచించారు. పట్టణంలోని వాసవీసార క్షత్రియ కళ్యాణ మండపంలో బుధవారం మండల వయో వృద్ధుల సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ షర్మిల, ఎంపీడీవో తేజోష్ణ, అధికారులు, వయోవృద్ధుల సంఘం సభ్యులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ట్రంప్ బాదుడుపై మోడీ మౌనమేల..?

సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప

సమావేశంలో మాట్లాడుతున్న నల్లప్ప

ప్రజాశక్తి-గుంతకల్లు

భారత దేశ ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎడాపెడా పన్నులు భారం మోపుతున్న ప్రధాని నరేంద్ర మోడీ ఎందుకు మౌనంగా ఉంటున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప ప్రశ్నించారు. బుధవారం స్థానిక సిఐటియు కాలనీలో ట్రంప్ టారిఫ్‌లపై సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లప్ప మాట్లాడుతూ భారత దేశంపై ట్రంప్ విధిస్తున్న టారీఫ్‌లు దేశ ప్రజలకు తీరని నష్టాన్ని చేకూరుస్తాయన్నారు. ప్రజలపై భారం వేస్తున్నా ట్రంప్‌ను ప్రధానమంత్రి మోడీ ప్రశ్నించలేని స్థితిలో ఉండటం శోచనీయమన్నారు. ట్రంప్ నిర్ణయాలు భారత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయన్నారు. తాజాగా ఫార్మా దిగుమతులపై వంద శాతం పన్నులు ప్రకటించడం దుర్మార్గం అన్నారు. హెచ్1బి విసాలపైనా పది లక్షల డాలర్లు పన్ను వేయడం కక్షసాధింపు అన్నారు. ఇప్పటికే ఆక్వా రైతులు తమ ఉత్పత్తులను ఎగుమతి చేసుకోలేక నష్టపోయే పరిస్థితి వచ్చిందన్నారు. ట్రంప్ అనుసరిస్తున్న విధానాల మూలంగా దేశానికి జరుగుతున్న నష్టం,అందులో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్, కార్యదర్శివర్గ సభ్యులు జగ్గలి రమేష్, కమిటీ సభ్యులు రాము నాయక్, సూరి, తిమ్మప్ప, డేనియల్, ఖాదర్, షాకిరా, జయమ్మ, ప్రభవతి, ఆదిలక్ష్మి, ప్రమీల పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE:GOOTY

I.P.No:30/2023

Between:

G.Eswaraiah ...Petitioner

And

1.T. Ravikanth
2. L. Prathap Reddy
3. Y. Nagesh
4. P. Ravishekar
5. B. Suresh
6. A. Sreenivasulu
7. C. Murali
8.Y. Ramesh
9. P.Sreenivasulu
10. R. Yogeswaraiah ...Respondents

NOTICE TO RESPONDENT NO:9

P. Sreenivasulu, S/o late Venkatesu, Hindu, major, aged about 55 years, Cloth Marchent, B.C. Colony, Pamid town and Mandal, Anantapur district.

Where as the Petitioner has instituted a petition against you and other respondents to adjudge him as insolvent. You are here by noticed to appear in this court in person or pleader duly instructed and able to answer all material question relating to the petition on 06/10/2025 at 10:30 A.M in the fore noon and that in default of your appearance on the fore said day, the above petition will be heard and determined in your absence.

N.MD.ISMAIL, M.A.B.L.,
Advocate for Petitioner

మహారాజశ్రీ గుత్తి సీనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో

E.P.No: 98/2016, in O.S.NO:224/2012

Between:

D.నరేష్ కుమార్. ...డిక్రీహోల్డర్

V/S

పి. మహమ్మద్ రఫీ ...జడ్జిమెంట్ డెబిటర్

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు తెలియ జేయడం ఏమనగా, ఈ దిగువ తెలిపిన షెడ్యూలు ఆస్తిని, పై తెలిపిన వాజ్యం నందు గౌరవ కోర్టు నందు తేది 17-10-2025 వ తేదిన ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల లోపల వేలము జరుప బడును.కావున ఆసక్తిగల సవాలుదారులు వేలమునందు పాల్గొనవచ్చును. కోర్టువారి షరతులకు లోబడి వేలము జరుప బడును.

షెడ్యూలు

అనంతపురము రిజిష్టరు డిస్ట్రిక్, గుంతకల్లు సబ్. రిజిష్టరు డిస్ట్రిక్ట్ కు చేరిన గుంతకల్లు గ్రామం పొలంలో గల భూమి వివరం.

బాబు: సర్కారు పుంజి, సర్వే:నెంబర్:369 సి, ఎ. సి:4-22 పైకి గుంతకల్లు మున్సిపల్ బెంజ్ కొట్టాలకు తూర్పు దిశన గల రెసిడెన్షియల్ ఏరియా లో కొత్త వార్డు:5, ప్రస్తుతం వార్డు 6 డోర్ నం: నెంబరు. 610 కి ఉత్తర దిశలో గల ప్లాట్ నెంబరు:78 గల బైలు స్థలమునకు హద్దులు :తూర్పు - ప్లాట్ నెంబరు79 గల స్థలము.

పడమర:ప్లాటనెంబరు 77 గల స్థలముఉత్తరం :ప్లాట్ నెంబరు. 70 గల స్థలము దక్షిణం :20 అడుగులు రోడ్డు ఈ మధ్యగల - బైలు స్థలమునకు కొలతలు -

తూర్పు - పడమర : 20 అడుగులు లేక 6.09 మీటర్లు
ఉత్తరం - దక్షిణం : 60 అడుగులు లేక 18.28 మీటర్లు
వెరసి 133:33 చదరపు గజాలు
డిక్రీ హోల్డర్ విలువ రూ:6,00,000/-
అమీనా విలువ. రూ. 7,50,000/-
మా ర్కెట్ విలువ: రూ. 2,93,326/

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

ఎం. శ్రీనివాసులు, బి. లక్ష్మీ నారాయణ
డిక్రీహోల్డర్ న్యాయవాదులు గుత్తి- అనంతపురము జిల్లా
సెల్: 98481 65583.

డీఎస్సీ ఎంపిక అభ్యర్థులకు 3 నుంచి శిక్షణ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

ఇటీవల డీఎస్సీ - 2025లో ఎంపికైన ఉపాధ్యాయులకు సంబంధించి ఈ నెల 3వ తేదీ నుంచి శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయి. శిక్షణ కేంద్రాన్ని కలెక్టర్ ఓ.ఆనంద్ బుధవారం తనిఖీ చేశారు. బుక్కరాయసముద్రంలోని విజయ భారతి డీఈడీ కళాశాలను సందర్శించి ఉపాధ్యాయుల శిక్షణ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డీఎస్సీ 2025లో ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ కార్యక్రమాలు ఈనెల 3 నుంచి 10వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఏర్పాట్లన్నీ పక్కాగా ఉండాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 4 శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఎంపికైన ఉపాధ్యాయులు తప్పనిసరిగా శిక్షణకు హాజరు కావాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి అభ్యర్థి లేటెస్ట్ అడ్వాయిడ్ ఫోన్ తీసుకురావాల్సి ఉంటుందన్నారు. నియామక ఉత్తర్వులు పత్రాలు వెంట తీసుకురావాలన్నారు. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు మాత్రమే ప్రభుత్వ నిబంధన మేరకు నియామక పత్రాలను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్వశిక్ష అభియాన్ ఏపీసీ శైలజ, డిఈవో ప్రసాద్‌బాబు, ఎంఈవో సమీదా, తహశీల్దార్ శ్రీధర్, ఎంపీడీవో సదాశివ పాల్గొన్నారు.

ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

ఆయుధపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ, తదితరులు

పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో ఆయుధ పూజ

ప్రజాశక్తి - అనంతపురం

అనంతపురం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో దసరా పర్వదినం పురస్కరించుకుని పోలీసులు వినియోగించే ఆయుధాలు, వాహనాలకు బుధవారం ఆయుధ పూజ ఘనంగా నిర్వహించారు. ఎస్పీ పి.జగదీష్ పూజా కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోలీసు ఆయుధగారం ఆవరణలో తుపాకులను అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. మోటార్ ట్రాన్స్‌పోర్టు విభాగంలో పోలీసులు నిత్యం వినియోగించే ద్విచక్ర వాహనాలు, కార్లు, వాటర్ కేనన్, మందు పాతరలు నిర్వీరం చేసే వజ్ర వాహనాలకు పూజలు చేశారు. అనంతరం పొడగించిన సబ్సిడరీ క్యాంటీన్ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, అనంతపురం అర్బన్, రూరల్ డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, వెంకటేశులు, ఎఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సిఐలు ధరణి కిశోర్, క్రాంతికుమార్, జగదీష్, శ్రీకాంత్, శాంతిలాల్, వలీబాషా, జయపాల్ రెడ్డి, ఆర్ఐలు పవన్ కుమార్, మధు, సూపరింటెండెంట్ ప్రసాద్, పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, జాఫర్, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

యల్లనూరు : యల్లనూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రామాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో ఆయుధపూజ నిర్వహించారు. పోలీస్ వాహనం, సిబ్బంది ఉపయోగించే తుపాకులకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ నారాయణ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు : ఎస్పీ

జిల్లా ప్రజలందరికీ ఎస్పీ పి.జగదీష్ విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలోని ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో దసరా పర్వదినాన్ని జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. దసరా ఉత్సవాలు జరిగే దేవాలయాలు, నవరాత్రి ఉత్సవాలు జరిగే అమ్మవారి ఆలయాలు, శమీ వృక్షాలున్న ప్రదేశాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేశారు.

ఎంపిపిపై అవిశ్వాస తీర్మానానికి నోటీసు

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

బుక్కరాయసముద్రం మండల పరిషత్ అధ్యక్షురాలు దాసరి సునీతపై అవిశ్వాస తీర్మానంకు అనుమతి ఇవ్వాలని మండలంలోని 13 మంది వైసిపి ఎంపీటీసీలు కలెక్టర్, ఆర్డీవో, డిప్యూటీ సీఈవోలకు ఇప్పటికే వినతిపత్రం అందజేశారు. సమర్పించారు. బుధవారం నాడు ఇన్‌ఛార్జి ఎంపీడీవో సదాశివంను కలిసి ఎంపిపిపై అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేశారు. వైసిపి తరపున గెలిచి టిడిపిలో చేరడం నిబంధనలకు విరుద్ధం అన్నారు. మండల పరిధిలోని 19 ఎంపీటీసీ స్థానాల్లో 13 స్థానాల్లో వైసిపి విజయం సాధించింది. ప్రస్తుత ఎంపిపిపై అవిశ్వాత తీర్మానం ప్రకటించి 13 మంది ఎంపీటీసీలు ఏకగ్రీవంగా ఎంపీటీసీ కాలువ వెంకటలక్ష్మికి మద్దతు ప్రకటించారు.

ఈ క్రాప్ నమోదుకు 15వరకు గడువు

ప్రజాశక్తి-అనంతపురం

జిల్లాలో ఈ క్రాప్ నమోదు గడువు అక్టోబర్ 15 వరకే ఉందని, ఈ సమయంలోపు రైతులు విధిగా తమ పంటలు నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి యు.ఉమా మహేశ్వరమ్మ తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 7,54,340 ఎకరాల్లో ఈ క్రాప్ నమోదు చేసినట్లు ఆమె తెలిపారు. రబీ సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో జిల్లాలో ఇప్పటి వరకు సాగు చేసిన పంటలు రైతు సేవా కేంద్రాల ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు.

మొదటి పేజి తరువాయి

తగ్గిన దసరా సందడి..!

కూడా వర్షాలు సకాలంలో పడలేదు. అదును తప్పి వచ్చాయి. దీంతో పంటల సాగు చాలా తక్కువగా జరిగింది. పండిన పంటకు సరైన గిట్టుబాటు లేదు. ఇప్పటికే మొక్కజొన్న పంట చేతికొచ్చింది. మొన్నటి వరకు రూ.2400 వరకున్న క్వింటాళ్ల ధర ఇప్పుడు రూ.1800కు పడిపోయింది. ఇంత పడిపోయినా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఆరంభమవలేదు. పంట గిట్టుబాటు లేకపోవడంతో రైతుకు పంట చేతికొచ్చినా తగినంత ఆదాయం లేదు. ఇక టమోటా ధర కూడా మొన్నటి వరకు అమాంతంగా పడిపోయింది. ఇటీవల మళ్లీ కొంత మెరుగైంది. ఇక ఉల్లి రైతు, అరటిరైతులు గిట్టుబాటు ధర లేక నష్టాలను చవిచూస్తున్నారు. ఇలా వ్యవసాయంపై ఆధారపడిన వారందరూ తగినంత ఆదాయం లేకపోవడంతో పండుగ జోరు గ్రామీణ ప్రాంతాల్లో పెద్దగా కనిపించడం లేదు.

పట్టణాల్లోనూ అంతంత మాత్రమే

పట్టణ ప్రాంతాల్లోనూ పండుగ జోరు అంతంత మాత్రంగానే కనిపిస్తోంది. ఎందుకంటే ఖర్చులకు తగ్గట్టు ఆదాయాలు పెరగలేదు. మరోవైపు మధ్య తరగతి ఎక్కువ మంది రుణాల ఊబిలో కూరుకుపోయి విలవిల్లాడుతున్నారు. వ్యాపారాలు గతం కంటే 20 శాతం వరకు తగ్గాయి. వ్యాపారులు వాపోతున్నారు. దీంతో ఉన్న కాడికి జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. పండుగ సమయంలో జరిగే వ్యాపారాలు కూడా ఈసారి తక్కువగానే ఉన్నాయని కిరాణా, బట్టల వ్యాపారులు చెబుతున్నారు.

పెద్ద కంపెనీలు ఆఫర్ల జోరు

బ్రాండెడ్ వస్తువులు అంటే టీవీలు, వాహన కంపెనీల ఆఫర్లు ప్రకటించడంతో ఆ దుకాణాల్లో మాత్రం పండుగ ఉత్సహం కనిపిస్తోంది. ప్రధానంగా ద్విచక్ర, కార్లు, ఇతర వాహనాల కొనుగోళుకు ఎక్కువ మంది మొగ్గుచూపుతున్నారు. గత నెలలో జీఎస్టీ తగ్గింపు వల్ల కొంత ధరలపై వాటిల్లో తగ్గాయి. దీనికి తోడు ఆఫర్లు అంటూ ప్రకటనలివ్వడంతో డబ్బున్న వారు వీటి కొనుగోలుకు మొగ్గు చూపుతున్నారు. నిత్యావసర సరుకులపై జీఎస్టీ ప్రభావం తక్కువగానే ఉందని వినియోగదారులు చెబుతున్నారు. వీటన్నింటి పరిస్థితుల నేపథ్యంలో ఈ ఏడాది దసరా పండుగ ఉమ్మడి జిల్లాలో నామమాత్రంగానే జరుగుతోందని చెప్పాలి.

చెరువు నీరు వృథా..!

వృథాగా వెళ్తున్న నీరు

ప్రజాశక్తి-యల్లనూరు

గండి కోట ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతల పంపుల ద్వారా యల్లనూరు, గడ్డంవారిపల్లి, గొడ్డుమర్రి, పార్నపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వరకు ఉన్న గండి కోట ప్రాజెక్టు ఉంది. ఈ ప్రాజెక్టు నుంచి యల్లనూరు చెరువుకు చేరిన తూము నుంచి వృథాగా బయటకు వెళ్తోంది. నీరు బయటకు వస్తుండడంతో ఎర్రవంక ప్రాంతంలోని పొలాలు రబీ సీజన్‌లో పప్పుశనగ విత్తుకునేందుకు వీలు లేకుండా పోయిందని ఆ ప్రాంతం లోని రైతులు వాపోతున్నారు. అధికారులు స్పందించి నీరు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పోస్టర్ల ఆవిష్కరణలో నాయకులు

డిజిటల్ యాప్ పోస్టర్లు విడుదల

ప్రజాశక్తి - గాండ్లపెంట

మండల కేంద్రంలోని వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద డిజిటల్ యాప్ పోస్టర్లను బుధవారం విడుదల చేశారు వైసిపి నాయకులు మాజీ జెడ్పిటిసి భాస్కర్ రెడ్డి మండల వైఎస్ కన్వీనర్ వై.వి శంకర్ నాయుడు తదితరులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధిని మరచి వైసిపి నాయకులు, కార్యకర్తలపై దాడులకు తెగబడుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యుడు ఫయాజ్, లక్ష్మీ నరసింహ గౌడ్, ఎం నరసింహులు, సూర్యనారాయణ రెడ్డి, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే పై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - తాడిమర్రి

మండలంలోని పెద్దకోట్ల గ్రామంలో చేపట్టే రీసర్వేపై అధికారులు బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామ రైతులు రీ సర్వే సిబ్బందికి సహకరించి రీసర్వేను విజయవంతం చేయాలని తహశీల్దార్ భాస్కర్‌రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత హిందూపురం పార్లమెంట్ అధ్యక్షుడు వీరానంద, రైతులతో పాటు సర్పంచి జొల్లి రెడ్డి రామన్న, మండల సర్వేయర్ నరేష్, సచివాలయ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లని మిగతా సంక్షేమ పథకాలను అందజేస్తోందని టిడిపి ధర్మవరం నియోజకవర్గ పరిశీలకులు నాగేంద్ర కుమార్ అన్నారు. బుధవారం ధర్మవరం పట్టణం ఇందిరానగర్, పీఆర్టీ వీధులలో పెన్షన్లు, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ సీడ్స్ రాష్ట్ర డైరెక్టర్, రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య, పట్టణ టిడిపి అధ్యక్షుడు పరిసేసుధాకర్, మదీనా మజీద్ కమిటీ అధ్యక్షులు నాగూర్ హుస్సేన్ మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌ఛార్జులు గుద్దిటి అనిల్, ఈశ్వరయ్య, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధ పూజ

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

పోలీసులు వినియోగించే అన్ని రకాల తుపాకులకు, వాహనాలకు బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు , సిబ్బందికి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ ఏటా ఆనవాయితీ గా చేపట్టే ఆయుధ పూజలో జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డీఎస్పీ విజయకుమార్, ఎఆర్ డిఎస్‌పి శ్రీనివాసులు, ఎస్‌బి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్పీ సిసి చిరంజీవి, ఆర్ ఐ లు వలి, మహేష్, రవికుమార్, సిఐలు సురేష్, నరేందర్ రెడ్డి , శివాంజనేయులు,మారుతి శంకర్, ఎస్ఐలు , ఆర్ఎస్ఐలు, డిపిఒ ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు

ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

ప్రజాశక్తి-సోమందేపల్లి

మండలంలోని చౌడేశ్వరి దేవి, వాసవి మాత, మరిగమ్మ, రాజరాజేశ్వరి దేవతల నవరాత్రి ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. తొగట వీర క్షత్రియ కులస్తుల చౌడేశ్వరి దేవి దేవాలయంలో దేవాలయ ధర్మకర్త దంపతులు డిసి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తొగట వీర క్షత్రియ సంఘ అధ్యక్షులు సీసీ హరిదాస్ ఎపీటీసీ పూజారి నాగభూషణ, జగదీష్, పలువురు పాల్గొన్నారు.

వైసీపీవి చౌకబారు విమర్శలు : మంత్రి సవిత

స్మార్ట్ రేషన్‌కార్డును అందజేస్తున్న మంత్రి సవిత

ప్రజాశక్తి రొద్దం

రాష్ట్రంలో వైసిపి చౌకబారు విమర్శలు చేస్తోందని బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు.బుధవారం మండలంలోని చెరుకూరు గ్రామంలో పింఛన్లు,ఉచిత సిలిండర్లు, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. గత ప్రభుత్వంలో ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నియామకం పూర్తి చేసి ఉపాధ్యాయులందరికి నియామక పత్రాలు కూడా అందజేసిందని చెప్పారు. రొద్దం మండల వ్యాప్తంగా ఏడాదిన్నర కాలంలోనే సుమారుగా 73 సీసీ రోడ్లను 6 కోట్ల రూపాయలతో పూర్తి చేసామని త్వరలో మరిన్ని సిసి రోడ్లకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. అక్టోబర్ 4 న రాష్ట్రవ్యాప్తంగా సొంత ఆటో కలిగి ఉన్న వ్యక్తులకు ఆటో సేవలకు కింద ప్రతి ఒక్కరికి 15వందల రూపాయలు అందజేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక వైసీపీ నాయకులు విషం కక్కుతున్నారని, కూటమి ప్రభుత్వం సంక్షేమం తో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఉదయ్ శంకర్ రాజ్, ఎంపీడీవో ఆనంధప్రసాద్, మండల కన్వీనర్ నరహరి, మాధవనాయుడు, చిన్నప్పయ్య, చంద్రమౌళి, వెంకటరామిరెడ్డి, నరసింహులు, చిన్నమంతూరు పవన్, శ్రీనాథ్ చౌదరి, దొడగట్ట రామచంద్రప్ప, డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పెద్ద ఎత్తున కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

3నుంచి ఉరుసు ఉత్సవాలు

ప్రజాశక్తి -ధర్మవరం రూరల్

ధర్మవరం పట్టణంలోని కొత్తపేటలో గల ఆస్తానా-ఏ-హజరత్ మహబూబ్ సుభాని రహం 47వ ఉరుసు మహోత్సవ వేడుకలు ఈనెల మూడవ తేదీ నుండి ఐదవ తేదీ వరకు మూడు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు నాసిర్ అహమ్మద్ తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉరుసు ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, కూటమి నాయకులు జమీర్ అహ్మద్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, తెలుగుదేశం నాయకులు సంధ రాఘవ, శీలా మూర్తి, మునిసిపల్ వైస్ చైర్మన్ శంషాద్ బేగం, ఏపీ ఎస్సీడీసీఎల్ అధికారి సయ్యద్ ముస్తాక్ అహ్మద్ తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణంలో బుధవారం 'ఓట్ చోర్-గద్దె చోడ్' కార్యక్రమాన్ని నాయకులు తుంపర్తి పరమేష్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా తుంపర్తి పరమేష్ మాట్లాడుతూ, భారత దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ చేపట్టిన..ఓట్ చోర్.. గద్దె చోడ్ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతోందని అన్నారు. ప్రస్తుత బిజెపి ప్రభుత్వం దేశంలో కులత్వంతో, మతతత్వం తో ప్రజలని విభజించి పాలిస్తోందని విమర్శించారు. ఆఖరికి రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కూడా దొంగలించే పరిస్థితి దేశం లో వుందంటే ఇంతకంటే దారుణం ఏముందని అన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు మునుగు మధు, రామాంజనేయులు, నరేంద్ర, ఎస్ఎఫ్ఐ నామాల నాగార్జున, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాషా, నబీ రసూల్, రాము తదితరులు పాల్గొన్నారు.

అనాథ బాలుడిని ఆదరించిన సిఐ

ప్రజాశక్తి - కొత్తచెరువు రూరల్

మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అనాధ బాలుడు కొత్తచెరువులో దీనస్థితిలో తిరుగుతూ ఉండగా కొత్తచెరువు సిఐ గమనించి ఆబాలుడిని ఆదరించారు. సిఐ మారుతి రాత్రిపూట గస్తీ తిరుగుతుండగా గ్రామం లోని నెహ్రూ సర్కిల్లో అనాధ బాలుడిని గుర్తించి ఆశ్రయం కల్పించారు. బాలుడు ఎనుముల రాజశేఖర్‌కు తల్లితండ్రులు చనిపోయి అనాధగా మిగిలాడు. దీంతో ఆ బాలుడు దురలవాట్లకు బానిసై మత్తు పదార్థాలు వాడుతున్నట్లు గమనించిన సిఐ ఆ బాలుడిని చైల్డ్ వెల్ఫేర్ ఆఫీస్, అనంతపురం వారి ద్వారా కడపలోని అనాధ శరణాలయంలో చదువుకునే నిమిత్తం తన సిబ్బంది ద్వారా పంపించారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి : పల్లె

కబడ్డీ ఆడుతున్న మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి

ప్రజాశక్తి -బుక్కపట్నం

నేటి తరం యువత విద్యతోపాటు క్రీడలలో రాణించి గ్రామీణ క్రీడలపై మక్కువ పెంచుకోవాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో పల్లె ఉమా జ్ఞాపకార్థం మన ఊరు మన ఆట కార్యక్రమంలో భాగంగా సత్య సాయి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లె కబడ్డీ ఆడి యువతను ఉత్తేజపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, గెలుపోటములు సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని తెలిపారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి గ్రామీణ క్రీడల పట్ల మక్కువ ప్రదర్శించాలని తెలిపారు. ఈ పోటీలలో జిల్లా వ్యాప్తంగా దాదాపు 25 టీంలు పాల్గొన్నాయని నిర్వాహకులు అంజి, సంతోష్, జగదీష్ లు తెలిపారు. అనంతరం పల్లె రఘునాథరెడ్డి పలు గ్రామాలలో సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ కార్పొరేషన్ డైరెక్టర్ సాకే యశోద, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, టౌన్ కన్వీనర్ ఎర్ర కేశప్ప, పుంగనూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేష్ నాయక్, తెలుగు యువత నరేష్, పిఐటిలు శివ, శ్యామ్, టీచర్ రవి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు నాయకులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీని విభజించాలని వినతి

ఎంపిడిఒకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి - తలుపుల

మండలంలోని వేపమానిపేట గ్రామపంచాయతీని విభజించి గంజి వారిపల్లి కేంద్రంగా కొత్త గ్రామపంచాయతీని ఏర్పాటు చేయాలని ఆ గ్రామస్తులు కోరారు. ఈ మేరకు వారు బుధవారం స్థానిక ఎంపిడిఒ నసీమాకు వినతి పత్రం అందజేశారు.గంజివారి పల్లి, కొత్త పులవాండ్లపల్లి, ఎస్సీ కాలనీ లు, బోయపల్లి, గుర్రంగుండ్ల పల్లి తదితర గ్రామాల ప్రజలు గ్రామపంచాయతీ కేంద్రమైన వేపమానిపేటకు అధికారిక పనుల నిమిత్తమై రావాలంటే పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని చెప్పారు. కొత్త పులవాండ్లపల్లి నుండి పంచాయతీ కేంద్రానికి రానుపోను సుమారు 28 కిలోమీటర్లు ఉందన్నారు. డైరెక్ట్ గా బస్సు సౌకర్యం కూడా లేదన్నారు. సచివాలయ వ్యవస్థ రావడంతో గ్రామపంచాయతీ కేంద్రానికి ప్రతి పనికి రావాల్సిన అవసరం ఏర్పడుతుంది. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో పోలింగ్ బూతులన్నీ పంచాయతీ కేంద్రమైన వేపమానిపేటలో ఏర్పాటు చేయడంతో గంజి వారి పల్లి వైపు నుండి వచ్చే ఓటర్లు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. కావున గంజివారి పల్లి, బోయపల్లి, ఎస్సీ కాలనీ, కొత్త పులవాండ్లపల్లి, కొత్త పులవాండ్లపల్లి ఎస్సీ కాలనీ, గుర్రంగుండ్లపల్లి గ్రామాలను కలిపి కొత్త గ్రామపంచాయతీ కేంద్రంగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు. పార్టీలకు అతీతంగా సుమారు 400 మంది గ్రామస్తుల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని గ్రామస్తుల తరపున దుర్గం అక్బర్, బాబు, సీనా, ముస్తఫా, వెంకటేష్, ఫకృద్దీన్, రాజేష్ తదితరులు ఎంపిడిఒకు అందజేశారు.

సంక్షేమం, అభివృద్ధి సిఎం చంద్రబాబుతోనే సాధ్యం : ప్రభుత్వ విప్

ప్రజాశక్తి-రాయదుర్గం

పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి సిఎం చంద్రబాబుతోనే సాధ్యమవుతోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. గుమ్మగట్ట మండలంలోని కలుగోడు గ్రామంలో బుధవారం చేపట్టిన ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కాలవ ముఖ్యఅతిథిగా లబ్ధిదారులకు పింఛను మొత్తం అందజేశారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎపిలో చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎక్కువ మొత్తం అందజేస్తుండటం గర్వించదగ్గ అంశమన్నారు. పింఛను పొందుతున్న భర్త మరణిస్తే అతని భార్యకు వెంటనే పింఛను అందిస్తామ న్నారు. కలుగోడు గ్రామంలో ఇటీవల ఇద్దరు మహిళలకు కొత్తగా వితంతు పింఛను అందిస్తున్నట్లు వెల్లడించారు. వైసిపి పాలనలో జగన్ రూ. 10 లక్షల కోట్ల అప్పులు మిగిల్చి వెళ్లినప్పటికీ రాష్ట్రంలో పెద్ద ఎత్తున సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కురుబ గిరిమల్లప్ప, కాలవ సన్నన్న, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ దానవేంద్ర, నాగరాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేస్తున్న కాలవ శ్రీనివాసులు

బొందలవాడలో పింఛన్లు పంపిణీ చేసిన ఆలం

నార్పల : టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు ఆధ్వర్యంలో మండలంలోని బొందలవాడ గ్రామంలో పింఛన్లు పంపిణీ చేశారు. ఆలంతో పాటు టిడిపి నాయకులు, సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛను నగదు అందజేశారు. అలాగే ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఆలం నరసానాయుడు మాట్లాడుతూ దసరా పండుగకు ఒక రోజు ముందే పింఛను అందడంతో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎర్రినాగప్ప, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ తలారి కుళ్లాయప్ప, నాయకులు నాగభూషణ, సోమశేఖర్, వెంకటరమణ, నారాయణస్వామి, గంగనాయుడు, రాము, ఓబిలేసు, బూసి బాబు, శీలం బాబు, గోవర్ధన్, మధు, రాజశేఖర్, పంచాయితీ సెక్రటరీ శ్రీనివాసులు, వీఆర్వో దాదాపీర్, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - నల్లమాడ

నల్లమాడలోని మారుతి బజార్‌లో కూటమి నాయకులు లబ్ధిదారులకు సామాజిక పింఛన్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మైలే శంకర, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, పంచాయతీ కార్యదర్శి దాదాసాహెబ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No : 47/2021
in
O.S.No : 158/2020
బండ్లమూడి చిన్నమ్మి చనిపోతే ఆమె వారసులు
బండ్లమూడి రాజ కుమార్
బండ్లమూడి యువరాజు .. డి.హెచ్.ఆర్స్
వర్సస్
చింతా బాబురావు .. జె.డి.ఆర్
టు,
జె.డి.ఆర్ చిరునామా
చింతా బాబు రావు తండ్రి చెన్నయ్య,
హిందూ, వయస్సు సుమారు 55 సం.లు,
ఉద్యోగి, దేవనగరం గ్రామం,
కంభం మండలం, ప్రకాశం జిల్లా.
ప్రస్తుత నివాసం:
సత్యసాయి ప్రశాంతి నిలయం రైల్వే క్వాటర్స్,
పుట్టపర్తి గ్రామం, పుట్టపర్తి మండలం,
అనంతపురం జిల్లా.
పై నెంబరు అమలు అర్జిలోని డిహెచ్ఆర్స్, నీపై అమలు అర్జి పరిహారం కోరుతూ అమలు అర్జీని పై కోర్టునందు దాఖలు చేసినందున, సదరు అమలు అర్జీలో నీవు పైకోర్టులో హాజరై నీఆక్షేపణలు తెలుపుటకు వాయిదా10-10-2025వ తేదీయున్నది. నీవు వాయిదా రోజు ఉదయం10-30 నిమిషాలకు నీవు స్వయంగ గాని, లేదా నీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై నీఆక్షేపణలంటే తెలుపుకునేది లేనిచో నీపరోక్షమందు సదరు అమలుఅర్జీని విమర్శించి తీర్మానించబడును.
// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
గిద్దలూరు
తేదీ : 01-10-2025 **ఇట్లు**
శ్రీ ఎ.తిరుమల ప్రసాద్,
డి.హెచ్.ఆర్స్ పరం అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 9393442442

'డిజిటల్ బుక్ ఉంది.. భయపడొద్దు'

నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

ప్రజాశక్తి-రాయదుర్గం

'డిజిటల్‌బుక్ ఉంది.. కూటమి ప్రభుత్వ దాడులు, దౌర్జన్యాలు, అరాచకాలకు ఎవరూ భయపడవద్దు' అని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, పరిశీలకులు ఎల్‌ఎం.మోహన్‌రెడ్డి తెలిపారు. ఆ పార్టీ అధినేత జగన్ రూపొందించిన డిజిటల్ బుక్ కరపత్రాలను బుధవారం వారు పట్టణంలోని మెట్టు నివాసంలో విడుదల చేశారు. వారు మాట్లాడుతూ గతంలో టిడిపి నాయకులు నారా లోకేష్ దౌర్జన్యాలు చేసేందుకే రెడ్ బుక్‌ను రూపొందించారని, అయితే ప్రస్తుతం వైసిపి అధినేత జగన్ తమ పార్టీ శ్రేణులపై కూటమి నాయకులు, అధికారుల దౌర్జన్యాలు, అరాచకాల నుంచి కాపాడేందుకు డిజిటల్ బుక్‌ను రూపొందించారన్నారు. ఒకవేళ ఎవరైనా అన్యాయం, దౌర్జన్యానికి బలైతే డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌లో స్కాన్ చేసి పార్టీకి ఫిర్యాదు చేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి వివిధ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో మొత్తం కమిటీల ఏర్పాటు పూర్తయ్యాక నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తామన్నారు. కమిటీల్లో ప్రతినిధులను ఎంపిక చేసే బాధ్యత స్థానిక కార్యకర్తలకు అప్పగించినట్లు తెలిపారు. కార్యకర్తలకు పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని, రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాలు శిల్ప, గుమ్మగట్ట ఎంపిపి భవాని, రాష్ట్ర కార్యదర్శులు మెట్టు విశ్వనాథరెడ్డి, కె.ఉషారాణి, బిటిపి గోవిందు, పొరాలు శివ, మండల, పట్టణ కన్వీనర్లు రామాంజనేయులు, బ్రహ్మానందరెడ్డి, లక్ష్మీకాంతారెడ్డి, శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు మారెన్న, కార్యదర్శి నాగప్ప పాల్గొన్నారు.

డిజిటల్ బుక్ కరపత్రాలను విడుదల చేస్తున్న వైసిపి నాయకులు

ఘనంగా ఎల్ఐసి ఆవిర్భావ దినోత్సవం

అనంతపురంలో పాల్గొన్న ఎల్ఐసి ఉద్యోగులు

రాయదుర్గంలో కేక్ కట్ చేస్తున్న ఎల్ఐసి ఉద్యోగులు

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని ఎల్ఐసి బ్రాంచ్-2 కార్యాలయంలో బుధవారం ఎల్ఐసి ఏజెంట్ల సంఘం ఆధ్వర్యంలో 62వ ఫార్మేషన్ డే ఘనంగా నిర్వహించారు. ముందుగా బ్రాంచ్ మేనేజర్ భరత్, సేల్స్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ హరి, లియాఫీ జెండాను ఆవిష్కరించారు. ఎల్ఐసి ఏజెంట్ల సంఘం అధ్యక్షులు ఎం.ఆదిశేషయ్య, ప్రధాన కార్యదర్శి చెరుకుతోట జగదీష్ మాట్లాడుతూ మూడేళ్ల నిర్విరామ పోరాటం వల్లే ఎల్ఐసి ప్రీమియంలో జిఎస్‌టి తొలగించారన్నారు. ఎల్ఐసి ఏజెంట్ల సంక్షేమం, బీమా రంగం అభివృద్ధి కోసం కృషి చేద్దాం అని పిలుపునిచ్చారున. కార్యక్రమంలో ఏజెంట్లు వెంకట్ నారాయణ, ముసలప్ప, రాజగోపాల్, నాగేందర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రామయ్య, శివశంకర్‌రెడ్డి, వన్నూర్‌వలి, నారాయణస్వామి, రామముని, జయరామకృష్ణగుప్తా, ప్రకాష్, రమేష్, శీనా, శ్రీధర్‌రెడ్డి, రామాంజి, హనుమంతు, బాషా, బాలరాజు, ధనుంజయ, రాజగోపాల్, నాగరాజు, గజేంద్ర, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(లియాఫీ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా యూనియన్ నాయకులు కేక్ కట్ చేశారు. వారు మాట్లాడుతూ 'లియాఫీ' పోరాట ఫలితంగానే బీమా ప్రీమియంపై జిఎస్‌టిని తొలగించా రన్నారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ లక్ష్మణ్ నాయక్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ ధర్మతేజ, డెవలప్మెంట్ ఆఫీసర్లు శ్రీనివాసులు, హరీష్, రవికుమార్, యూనియన్ నాయకులు బ్రహ్మానందరెడ్డి, నాగరాజు, నిషార్, మల్లికార్జున, నాగరాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

విజయానికి ప్రతీక విజయదశమి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

చెడుపై మంచి, దుష్ట శక్తుల మీద సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి పండుగ అని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. దసరా పర్వదినం ప్రతి ఒక్కరి కుటుంబానికి విజయాలు వరించాలన్నారు. పండుగ శుభాకాంక్షలను బుధవారం జిల్లా ప్రజలందరికీ తెలియజేశారు. విజయదశమి పండుగ సందర్భంగా దుర్గామాత ఆశీస్సులు ప్రతి ఒక్క కుటుంబాలకు ఉండాలని, అందరూ అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.

ప్రతి కుటుంబానికి విజయాన్ని తీసుకురావాలి : దగ్గుపాటి

ఈ దసరా ప్రతి కుటుంబానికి విజయాన్ని తీసుకురావాలని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు. దసరా ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆయుధ పూజ సందర్భంగా తన నివాసం వద్ద వాహన పూజ నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలసి వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి సందర్భంగా రాష్ట్రం అన్ని రంగాల్లో అభివద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

ఉమ్మడి అనంతపురం జిల్లా స్థాయి పారా స్విమ్మింగ్ పోటీలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

జూనియర్, సబ్ జూనియర్, సీనియర్స్ (బాల, బాలికలు) ఉమ్మడి అనంతపురం జిల్లా స్థాయి పారా స్విమ్మింగ్ పోటీలకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.నాగరాజు, కార్యదర్శి శ్రీనివాసులు బుధవారం తెలిపారు. ఇండోర్ స్టేడియం నందు 4వ తేదీన రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి 5వ తేదీన ఈవెంట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈవెంట్‌లో గెలుపొందిన వారిని ఆంధ్రప్రదేశ్ 7వ పారా స్విమ్మింగ్ రాష్ట్ర స్థాయి ఛాంపియన్ షిప్ 2025, ఏలూరులో నిర్వహించే ఈవెంట్‌కి పంపనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 4వ తేదీన అనంతపురం ఇండోర్ స్టేడియం సంప్రదించాలన్నారు. ఇతర సమాచారం కోసం 091 93903 88169, 91 80741 06154 నెంబర్‌లకు సంప్రదించాలని తెలిపారు.

ఎస్‌జిఎఫ్ క్రీడల్లో విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని డిఎస్ఎ ఇండోర్ స్టేడియంలో బుధవారం ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో అండర్-17, అండర్-19 బాక్సింగ్ బాల బాలికల ఎంపిక పోటీలు నిర్వహించారు. డిఎస్‌డిఒ మంజుల ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. అండర్-19 బాలికల విభాగంలో ప్రత్యూష, హేమావతి, షహీన, నందిని, అఖిల, రేవతి, భవిజ్ఞ, స్నేహలత. అండర్-17 విభాగంలో నందిని, బిందుశ్రీ, గీతాంజలి, సాయిశ్రీ, నీలావతి, ఆశీర్వాద, రేబిక, బిందు, సింధు, వసంతలక్ష్మి, వసంత, తనూష, అంజలి, మేఘన. అండర్-19 బాలుర విభాగంలో నూర్ మహమ్మద్, మణికంఠ, తేజకుమార్, అక్షయ్‌కుమార్, గణేష్, చరణ్, హర్షవర్ధన్‌రెడ్డి, అర్సలామ్, అభీథ్, విజయ్‌సింహారెడ్డి, నందకిషోర్. అండర్-17 విభాగంలో హర్షవర్ధన్, మణికంఠరెడ్డి, వైష్ణవ్‌కుమార్‌రెడ్డి, రవితేజ, భరత్‌కుమార్, సుదర్శన్, లక్షిత్‌చౌదరి, మనోజ్, చక్రి, విజయ్‌కుమార్, కిషోర్ నాయక్, ఉమర్ ప్రతిభ కనబరచడంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల పాఠశాల క్రీడా కార్యదర్శులు శ్రీనివాసులు, శకుంతల, లక్ష్మీనారాయణ, సుహాసిని, శ్రీనివాస్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఎపి ఎస్ఎపి ప్రభాకర్, గోపాలరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

4న వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

నగరంలోని డిఎస్ఎ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 4వ తేదీ ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో వెయిట్ లిఫ్టింగ్ అండర్-17, 19 బాలబాలికల పోటీలు, నారాయణ టెన్నిస్ అకాడమీలో అండర్-14, 17, 19 బాల బాలికల సాఫ్ట్ టెన్నిస్ బాల్ ఎంపిక పోటీలు నిర్వహిస్తామని ఎస్‌జిఎఫ్ సెక్రటరీ శ్రీనివాసులు, కార్యదర్శి శకుంతల తెలిపారు.

సామాజిక సేవలో జిల్లా హోటల్స్, రెస్టారెంట్స్ అసోసియేషన్

ప్రభుత్వం సహకారం అందిస్తే మరింత చేయూత
అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బండి వి.రమణ

ప్రజాశక్తి -అనంతపురం

ఉమ్మడి అనంతపురం జిల్లా హోటల్స్, రెస్టారెంట్స్ అసోసియేషన్ సభ్యుల సమిష్టి ఐక్యత ఎంతో గొప్పదని జిల్లా హోటల్స్, రెస్టారెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు బండి రమణ తెలిపారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటూ దశాబ్దాలుగా ఈ రంగాన్ని అభివృద్ధి వైపు నడిపించేందుకు తాము ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. కేవలం వ్యాపార దృక్పథంతోనే కాకుండా సామాజిక చైతన్యంతో అనేక సేవా కార్యక్రమాల్లో మేము సైతం అంటూ అసోసియేషన్ యాజమాన్యం సభ్యులు మార్గదర్శకులుగా నిలిచారన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ఎంతో మందికి ఆకలి దప్పికలు తీర్చారన్నారు. ఓ వైపు ప్రభుత్వానికి, మరో వైపు పోలీసులు, ప్రజలకు తమ వంతు సహకారం అందించామన్నారు. ఆయా కార్యక్రమాలకు రూ. 3 లక్షలు ఖర్చు చేయగా, సీఎం రిలీఫ్ ఫండ్‌కు మరో రూ. 3 లక్షలు రాష్ట్ర కార్యవర్గానికి ఇచ్చామన్నారు. సుమారు 700 మంది పోలీసులకు సహకారం అందించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనంతపురం జిల్లా అసోసియేషన్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని, అందుకు సభ్యుల సమిష్టి ఐక్యతే ప్రధానమైందని తెలిపారు. 2021లో అసోసి యేషన్ అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత పది మందిగా ఉన్న సభ్యత్వం 110 మందికి చేరిందన్నారు. అసోసియేషన్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో హోటల్స్, రెస్టారెంట్ల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి తగిన ప్రోత్సాహం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

కరోనా సమయంలో ఆర్‌డిటి మహిళా విభాగం డెరెక్టర్ విశాల ఫెర్రర్‌కు ఆర్థిక సాయం చేస్తున్న అసోసియేషన్ సభ్యులు

స్టోర్ అసిస్టెంట్ మేనేజర్ నుంచి..

బండి రమణ బత్తలపల్లి ప్రాంతంలోని కాటంకుంట గ్రామానికి చెందిన నారాయణ, రామలక్ష్మమ్మ దంపతుల కుమారుడు. సాధారణ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన ఆయనకు చిన్నప్పటి నుంచే స్వయం కృషితో ఎదగాలనే ఆకాంక్షతో ఉండేది. విద్యాభ్యాసం అనంతరం స్థానిక ఎస్ఎస్‌బిఎన్‌లో డిగ్రీ(బీకాం) పూర్తి చేసి బెంగళూరులోని ఎల్ అండ్ టి సంస్థలో స్టోర్ అసిస్టెంట్ మేనేజర్‌గా కన్‌స్ట్రక్షన్ రంగంలో జీవితాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత ఆయనే ప్రత్యక్షంగా, పరోక్షంగా వందలాది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగారు. వ్యాపార రంగంపై మక్కువతో ఉద్యోగం వదిలి మరొక భాగస్వామితో కలిసి కమలానగర్‌లో రెస్టారెంట్ ప్రారంభించిన ఆయన 2010లో ఓ మెట్టు ఎక్కడం ద్వారా 'రుచీస్' సంస్థను ప్రారంభించారు. అత్యున్నత స్థాయి ప్రమాణాలతో నాణ్యమైన ఆహారం ప్రజలకు చేరువ చేయాలని శాఖాహారం, మాంసాహారం వంటకాలను అందిస్తూ 'రుచీస్'ను ప్రజల ముందుకు తీసుకొచ్చారు. ఆ సంస్థ విస్తరణలో భాగంగా రాయదుర్గం, కర్నాటకలోని దావణగెరె, చిత్రదుర్గ, వంటి ప్రాంతాల్లో బ్రాంచ్‌లు ఏర్పాటు చేశారు. త్వరలో మిత్రులతో కలిసి అనంతపురం బైపాస్‌లో 'రాఘవేంద్ర వైభవ్' పేరుతో మరొక సరికొత్త రెస్టారెంట్‌ను ప్రజల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు. ప్రజలు, అసోసియేషన్ మిత్రులు అందరి సహకారంతో సామాజిక, సాంఘిక బాధ్యతలతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. తమ వంతుగా సమాజానికి పలు రకాల సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎపి టూరిజం మెంబర్‌గా కూడా తమ వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

అనంతపురం జిల్లా హోటల్స్, రెస్టారెంట్స్ అసోసియేషన్ సభ్యుల సన్మాన కార్యక్రమం

అనంతపురంలో వరద బాధితులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న హోటల్స్, రెస్టారెంట్స్ అసోసియేషన్ సభ్యులు(పాతచిత్రం)

గమ్యానికి చేర్చిన ఆశయం..!

అంచెలంచెలుగా ఎదిగిన కలమడి రమణ
సోడా వ్యాపారం నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరకూ..
ప్రధాన ఉపాధి రంగంగా హోటళ్లు, రెస్టారెంట్లు

ప్రజాశక్తి - అనంతపురం

జీవితంలో ఆశయం గొప్పదైతే అదే విజయం వైపు తీసుకెళ్తుంది అనే విషయాన్ని తాను నమ్ముతానని అప రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలమడి రమణ పేర్కొన్నారు. ఇటీవల ఆయన ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో తన అభివృద్ధి విషయాలను ప్రజాశక్తితో పంచుకున్న అంశాలు ఆయన మాటల్లో..

అనంతపురం జిల్లా శింగనమల మండలం వెస్ట్ నరసాపురం గ్రామానికి చెందిన కలమడి రమణ వ్యాపార నిమిత్తం అనంతపురం వచ్చారు. తండ్రి శ్రీరాములు, తల్లి నాగమ్మ వత్తిరీత్యా వ్యవసాయ కుటుంబం అయినా పిల్లలను గొప్పగా పెంచాలని ఆకాంక్షించారు. పదవ తరగతి వరకు చదివిన తాను సొంత కాళ్లపై నిలబడాలని ఆకాంక్షతో వ్యాపార రంగంపై ఆసక్తితో అడుగు వేశాను. ఆరోజుల్లో సోడా వ్యాపారం మొదలుకుని అనేక చిన్న వ్యాపారాలను చేశాను. ప్రస్తుతం అత్యున్నతమైన హోటల్స్, రెస్టారెంట్స్ రంగంలో రాష్ట్రస్థాయికి ఎదగటం సంతృప్తిని ఇస్తోంది. అనంతపురంలో 1996లో రెస్టారెంట్ల రంగంలోని అడుగు పెట్టాను. బళ్లారి రోడ్డులో మొట్టమొదటిగా శ్రీరామ రెస్టారెంట్‌తో తన వ్యాపార ప్రస్థానం ప్రారంభమైంది. ఆ తర్వాత వైన్‌షాప్స్ వ్యాపారంలోకి అడుగు పెట్టాను. అందులో సంతృప్తి లేకపోవడంతో 2011లో ఎస్ఎస్.ప్యారడైజ్‌ను ప్రారంభించాను. రెస్టారెంట్ రంగంలోకి అడుగు పెట్టిన అనంతరం ప్రజలు ఎంతగానో ఆదరించి అక్కున చేర్చుకున్నారు. కొన్ని అనివార్య కారణాల కారణంగా ఎస్ఎస్ ప్యారడైజ్ పేరును ఎస్ఎస్ ప్యాలెస్‌గా మార్చాం. హోటల్, రెస్టారెంట్ వ్యాపారంతో తనకిష్టమైన వ్యవసాయ రంగంలో కూడా అరటి, బొప్పాయి, చీనీ వంటి ఉద్యానవన పంటలను సాగు చేస్తున్నాను.

హోటల్ రెస్టారెంట్ అసోసియేషన్ ద్వారా వ్యక్తిగతంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాను. కరోనా సమయంలో ప్రజలకు తమ వంతు సాయం అందించాం. తన కుమారుడు శ్రీనాథ్ ఆస్ట్రేలియాలో "నమస్తే మేట్" హోటల్ నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు వేలకు పైగా హోటల్స్, రెస్టారెంట్స్ ఉన్నాయి. హోటల్స్ రెస్టారెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఈ రంగంలో ఉన్న వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నాను. ఈ యూనియన్‌లో సభ్యత్వాన్ని పెంచి సంఘాన్ని మరింత బలోపేతం చేస్తాం. విజయవాడ వరదలు నేపథ్యంలో 25 లక్షల రూపాయలను రాష్ట్రవ్యాప్తంగా హోటల్స్ రెస్టారెంట్స్ అసోసియేషన్ సభ్యులు సమిష్టిగా పోగు చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందజేశాం. ఇటీవల బెంగళూరులో జరిగిన ఇండియా మీట్ హోటల్స్ రెస్టారెంట్స్ అసోసియేషన్ సమావేశంలో జాతీయ అధ్యక్షులు శ్యామరాజు అనేక అంశాలను వివరించారని, వాటిని క్షేత్రస్థాయిలో అమలు అయ్యేలా తమ నిర్ణయాలు తీసుకుంటామని కలమడి రమణ తెలియజేశారు.

కలమడి రమణ

రాష్ట్ర హోటల్స్, రెస్టారెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధికి చెక్కు అందజేస్తున్న రాష్ట్ర నాయకులు

రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక సందర్భంలో జిల్లా అసోసియేషన్ సభ్యులు

ప్రశాంత వాతావరణంలో ఎపి02

రెస్టారెంట్ అధినేత ఆనందరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని నాల్గో పోలీస్ స్టేషన్ సమీపంలో జాతీయ రహదారి-44పై సర్వీస్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఎపి02 రెస్టారెంట్ ప్రశాంత వాతావరణానికి నెలవు అని ఆ రెస్టారెంట్ అధినేత ఆనందరెడ్డి తెలిపారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ ఏడేళ్లుగా అనంతపురం ప్రజలతోపాటు బెంగళూరు-హైదరాబాద్ హైవేపై రాకపోకలు సాగించే ప్రయాణికులకు రుచికరమైన వంటకాలు అందిస్తూ ఎపి02 ఆదరణ పొందిందని తెలిపారు. దాదాపు 250 మంది కూర్చునేందుకు వీలుగా మినీ ఫంక్షన్ హాల్ గార్డెన్ రెస్టారెంట్ అందుబాటులో ఉందన్నారు. ఫ్యామిలీ పార్టీలు, కిట్టి పార్టీలు, బర్త్‌డే పార్టీలు, ఇలా అన్ని పార్టీలు, ఫంక్షన్లకు అందుబాటులో ఉంటుందన్నారు. మెకానికల్ ఇంజినీరింగ్ చేసినా ఈ రంగంపై ఉన్న మక్కువతో రెస్టారెంట్‌ను ప్రారంభించానని తెలిపారు. తన తండ్రి ఆర్మీలో దేశ సేవ చేసి తనకు ప్రోత్సాహం అందించారని తెలిపారు. తాను స్వయంగా ఉపాధి పొందుతూ పది మందికి ఉపాధి కల్పించే దిశలో రెస్టారెంట్‌ను అన్ని హంగులతో నాణ్యత, నమ్మకానికి లోటు రాకుండా చూస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం తాను హోటల్స్ రెస్టారెంట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సంఘం బలోపేతం, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.

అనంతలో 'బల్లా' ప్రత్యేకం

నాణ్యత, నమ్మకంతో ప్రజాదరణ : బల్లా గ్రూప్ అధినేత బల్లా సురేష్

ప్రజాశక్తి-అనంతపురం

సుదీర్ఘకాలంగా అనంతపురం ప్రజలకు బల్లా గ్రూప్ ద్వారా విశేషమైన సేవలు అందిస్తున్నట్లు అధినేత బల్లా సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ ప్రజల ఆదరణతో తాము హోటల్, రెస్టారెంట్, లాడ్జ్, ఫ్యూయల్ రంగాల్లో ఎంతో నమ్మకం, నాణ్యతతో ఆదరణ సొంతం చేసుకున్నామన్నారు. ప్రజలతో మమేకమై అనేక సేవ సాంస్కృతిక రంగాల్లో కూడా తమకంటూ గుర్తింపు పొందామన్నారు. ప్రముఖ సినీతారలు, క్రికెటర్లను అనంతపురం తీసుకురావడంలో భాగస్వామ్యం పొందామన్నారు. అనేక సేవా సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా గుర్తింపు పొందామని తెలిపారు. గుత్తి రోడ్డులో ఆధునిక హంగులు, సకల సౌకర్యాలతో బల్లా కన్వెన్షన్ హాల్‌ను ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చామని తెలిపారు. హోటల్స్, రెస్టారెంట్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులుగా సంఘం బలోపేతానికి, సేవ కార్యక్రమాలు చేపట్టామన్నారు. వ్యక్తిగతంగా కూడా తమ కుటుంబం సేవా కార్యక్రమాల్లో తమ వంతు భాగస్వామ్యంతో సమిష్టి కృషికి నాంది పలికామన్నారు. కరోనా లాంటి మహమ్మారి ప్రపంచాన్ని పట్టి పీడించిన సమయంలో అసోసియేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ముందుంటుందని గుర్తు చేశారు. హోటల్, రెస్టారెంట్ తోపాటు బల్లా విడిది కేంద్రం ద్వారా సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్నామని చెప్పారు. ఇంతటి ఆదరణతో తమ అభివృద్ధిలో సహకారం అదించిన వినియోగదారుల ఆదరణకు రుణపడి ఉంటామని తెలిపారు.

బల్లా కన్వెన్షన్ హాల్

'గోల్డెన్ తాజ్'లో విందు.. భోజన ప్రియులకు పసందు'..

కష్టమర్ల సౌకర్యార్థం మరో బ్రాంచి : అధినేత సయ్యద్ అలీ

గోల్డెన్ తాజ్ హోటల్

ప్రజాశక్తి-అనంతపురం

'గోల్డెన్ తాజ్‌లో విందు.. భోజన ప్రియులకు పసందు' అని నగరంలోని శ్రీకంఠం సర్కిల్‌లో ఉన్న గోల్డెన్ తాజ్ రెస్టారెంట్ అధినేత సయ్యద్ అలీ పేర్కొన్నారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ పదేళ్లుగా జిల్లా ప్రజలకు అనుభవజ్ఞులైన మాస్టర్లతో నాణ్యమైన, రుచికరమైన చికెన్, మటన్ ఐటమ్స్ అందిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్, ఒడిశా, పలు ప్రాంతాలకు చెందిన మాస్టర్లతో అద్భుతమైన రుచితో వంటలు అందిస్తున్నట్లు చెప్పారు. తాము 'మండి బిర్యాని' ప్రత్యేకంగా అందిస్తున్నట్లు తెలిపారు. కస్టమర్ల కోసం కళ్యాణదుర్గం రోడ్డు సర్కిల్‌లో రెండో బ్రాంచిని ప్రారంభించినట్లు చెప్పారు. గోల్డెన్ తాజ్ అంటే ఆచరణలో రుచికరమైన వంటకాలు అందిస్తామన్నారు. తమ వద్ద స్టార్టర్, వెజ్, నాన్‌వెజ్ ఐటమ్స్ అన్నీ లభిస్తాయన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కేంద్ర ఎన్నికల కమిషన్ పారదర్శకంగా ఉండాలి

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి : జెవివి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వెన్నపూస బ్రహ్మారెడ్డి

కార్యక్రమంలో మాట్లాడుతున్న జెవివి జాతీయ నేత వెన్నపూస బ్రహ్మారెడ్డి

ప్రజాశక్తి -అనంతపురం

కేంద్ర ఎన్నికల కమిషన్(సీఈసీ) పారదర్శకంగా, జవాబుదారీ తనంగా ఉండాలని, ప్రజాస్వా మ్యాన్ని పరిరక్షించాలని జన విజ్ఞాన వేదిక జాతీయ నాయకులు డాక్టర్ వెన్నపూస బ్రహ్మారెడ్డి పేర్కొన్నారు. నగరంలోని పెన్షనర్స్ భవన్‌లో బుధవారం ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కె.అల్తాఫ్ అధ్యక్షతన ఎన్నికల కమిషన్ పనితీరుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎం.రామకష్ణారెడ్డి, ఐక్యవేదిక భాగస్వామ్య సంస్థలు జెవివి నాయకులు డాక్టర్ వెన్నపూస బ్రహ్మారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు గోపాల్‌నాయక్, ఇస్మాయిల్, జై భారత్ సంస్థ నాయకులు కుళ్లాయప్ప ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ సీఈసీ పనితీరు భిన్నంగా ఉండడం వల్ల ప్రజాస్వామ్యానికి భంగం కలుగుతుంద న్నారు. సీఈసీ పారదర్శకంగా, జవాబు దారీతనంగా ఉంటూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలే కానీ రాజకీయాలతో భాగస్వామ్యం కాకూడదని హితవు పలికారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ అనేక ఆరోపణలు ఎదుర్కొంటూ అస్తవ్యస్తంగా తయారైంద న్నారు. మచ్చుకైనా పారదర్శకత, జవాబుదారీతనం కనిపించకుండా రాజకీయ చట్టంలో బంధించబడిం దన్నారు. తద్వారా ప్రజాస్వామ్యం మనుగడకు తీవ్ర నష్టం కలుగుతుంద న్నారు. తద్వారా నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక, తదితర పరిణామాలను మన దేశంలో కూడా భవిష్యత్తులో చవిచూసే ప్రమాదం ఉందన్నారు. అధిక భాగం నేర చరిత్ర కలిగిన నాయకులు ప్రజాప్రతినిధులుగా ఉండటం వల్ల చట్టాలను అనుకూలంగా మార్చుకొని వేలకోట్ల రూపాయలు ఎగవేతదారులకు అండగా నిలుస్తున్నారనేది నగ్న సత్యం అన్నారు. కావున స్వతంత్ర ఎన్నికల వ్యవస్థ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజలు, మేధావులు, ప్రజాసంఘాలు ఏకం కలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక నాయకులు ఎం.సాంబశివుడు, సుబ్బరాయుడు, టివి రెడ్డి, ఎస్సీ, ఎస్టీ సంఘాల ఐక్యవేదిక నాయకులు సాకే హరి, ఒపిడిఆర్ నాయకులు ఉపేంద్ర, జిసి.ప్రకాష్, రాయలసీమ విద్యావంతుల వేదిక నాయ కులు వెంకటేష్, ప్రజా కళాకారులు చంద్రప్ప, రామ్‌దాసు, లక్ష్మి, ప్రజాసంఘాల నాయకులు డాక్టర్ శంకర్‌గౌడ్, భీమన్న, బయపరెడ్డి, తరిమెల రాజు, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రాహుల్, టిఎన్.రసూల్, కవులు షేక్ రియాజుద్దీన్, డాక్టర్ అంకె రామలింగయ్య, ఫణిభూషణ్, రోగప్ప, తదితరులు పాల్గొన్నారు.



పుట్లూరు ఎఎస్ఐగా ఆదినారాయణ

ప్రజాశక్తి-పుట్లూరు

స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నూతన ఎఎస్ఐగా ఆదినారాయణ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన అమడగూరు మండలంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తుండేవారు. ఉద్యోగోన్నతి బదిలీపై ఇక్కడికి ఎఎస్ఐగా వచ్చారు. ఆయనకు స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ఎఎస్ఐ ఆదినారాయణ

బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

అండర్ డ్రెయినేజీ కారణంగా పాతబస్టాండ్‌లో కొంతమేరకు నష్టపోయిన చిరువ్యాపారులకు దసరా సందర్భంగా బుధవారం స్థానిక ప్రజావేదికలో ఎమ్మెల్యే సురేంద్రబాబు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో భాగంగానే డ్రెయినేజీ పనులు చేపట్టామని, అంతకుమించి ఎవరికీ నష్టం చేయాలనేది తమ ఉద్దేశం కాదన్నారు. ఈ కారణంగా సుమారు 30 కుటుంబాల పేదలు ఇబ్బంది పడ్డారని గుర్తించి సరుకులు పంపిణీ చేస్తున్నామన్నారు. అందరూ విజయదశమిని సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో సిబ్బంది అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి-బెళుగుప్ప

వైద్య సిబ్బంది విధులకు డుమ్మా కొట్టకుండా, పనివేళల్లో ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని తహశీల్దార్ బి.అనిల్‌కుమార్ ఆదేశించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం తహశీల్దార్ సందర్శించి వైద్యులు, సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు. కొందరు వైద్య సిబ్బంది మాత్రమే హాజరుకాగా మిగతా వారు హాజరు కాకపోవడం గుర్తించి వారి గురించి ఆరా తీశారు. తహశీల్దార్ మాట్లాడుతూ డాక్టర్లు సమ్మెలో ఉన్నారు కాబట్టి మిగిలిన సిబ్బంది విధులకు సక్రమంగా హాజరై ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. వైద్య సిబ్బంది విధులకు గైర్హాజరైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట డిప్యూటీ తహశీల్దార్ మధుసూదన్‌రావు, వైద్య సిబ్బంది ఉన్నారు.

పంచాయతీ కార్మికులకు సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - నార్పల

నార్పల మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం సర్పంచి మన్నీల సుప్రియ, డిప్యూటీ ఎంపిడిఒ శైలజారాణి, పంచాయతీ కార్యదర్శి శ్యామల కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్మికులు విజయదశమి పండుగను సంతోషంగా నిర్వహించుకోవాలనే ఉద్దేశంతో పండుగ సరుకులు పంపిణీ చేశామని వారు తెలిపారు.

పామిడి : దసరా పండుగ పురస్కరించుకొని పామిడి మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఇన్‌ఛార్జి డివిజనల్ పంచాయతీ అధికారి విజయలక్ష్మి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర వస్తువులు, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ తేజోశ్న, డిప్యూటీ ఎంపిడిఒ అశ్వర్థమనాయుడు, గ్రామపంచాయతీ జూనియర్ అసిస్టెంట్లు ఖాజా, రవి, బిల్ కలెక్టర్ శ్రీనివాసులు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నార్పలలో సరుకుల పంపిణీ చేస్తున్న సర్పంచి మన్నీల సుప్రియ

సంక్షేమ ఫలాలు ప్రతి కుటుంబానికీ అందాలి

కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్

కరపత్రాన్ని అందజేస్తున్న కలెక్టర్, మాజీమంత్రి పల్లె

ప్రజాశక్తి - బుక్కపట్నం

జీఎస్టీ సంస్కరణల ఫలాలు ప్రతి కుటుంబానికి అందించాలన్నదే సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమాల నిర్వహణ ప్రధాన ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రం లోని తేరు కూడలిలో సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీఎస్టీ లో స్లాబులు తగ్గింపు కారణంగా ప్రజలు నిత్యం ఉపయోగించే టూత్ పేస్ట్ నుండి ఏ .సి. వరకు అదేవిధంగా రైతులు వినియోగించే సాగు పరికరాల నుండి టాక్టర్ వంటి పెద్ద వస్తువుల వరకు అన్నిరకాల వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయన్నారు. దీర్ఘకాలిక వ్యాధులకు వినియోగించే ఔషదాలు జీఎస్టీ నుండి మినహాయించారన్నారు. వీటిని ప్రజలకు తెలియజేసి, జీఎస్టీ లబ్ధిని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా నెల రోజులపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు వస్తువులను కొనుగోలు చేసే సమయంలో ధరలు, జీఎస్టీ తగ్గిన ధరలు గురించి ప్రతి వ్యాపారిని అడిగి కొనుగోలు చేసి తప్పనిసరిగా బిల్లులు పొందాలని కలెక్టర్ సూచించారు. మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ జీఎస్టీ స్లాబులు తగ్గింపు ద్వారా ఏటా కొన్ని వేల రూపాయలు ఆదాయం కోల్పోతున్నప్పటికీ ప్రజల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం జీఎస్టీ స్లాబులు తగ్గించిందన్నారు. అనంతరం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ రెండు వ్యాపార దుకాణాలను సందర్శించి జిఎస్టి పై పరిశీలించారు. అంతకుముందు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిఎస్‌డబ్ల్యూఎస్ నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్, సర్పంచి నాగలక్ష్మి రాజు, ఎంపిడిఒ శ్రీనివాసులు, తహశీల్దార్ నరసింహులు, జీఎస్టీ శాఖ సీనియర్ ఇన్స్‌పెక్టర్ రాజు, మండల కన్వీనర్ మల్లిరెడ్డి, కూటమి నాయకులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి : మండలం లోని ప్యాదిండి గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రాము నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అన్ని వ్యవసాయ ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయం పనిముట్లు, యంత్రాలు ,యంత్ర పరికరాలు మీద జిఎస్టి భారీగా తగ్గించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడి లక్ష్మీ నాయక్, మండల వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, ఎంపీటీవో రామ్మోహన్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

గుడిబండ : సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై గుడిబండలో ట్రాక్టర్లతో బుధవారం ర్యాలీ నిర్వహించారు. వ్యవసాయ అధికారి వీర నరేష్, ఎంపీడీవో కేశవరెడ్డి, తహశీల్దార్ శ్రీధర్, సింగల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, ఆసుపత్రి కమిటీ ఛైర్మన్ న్యాయవాది శివకుమార్ పాల్గొన్నారు.

నంబులపూల కుంట : రాష్ట్ర ప్రజలకు చేయూత ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని కదిరి శాసనసభ్యులు వెంకట పసాద్ తెలిపారు బుధవారం సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై మండల కేంద్రంలోని కూటమి నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన రోడ్ షో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి పరిశీలకుడు భాష వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి, ఎమ్మార్వో దేవేంద్ర నాయక్ ,ఎంపీడీవో పార్థసారథి ,మండల తెలుగుదేశం నాయకులు దండే రవిశంకర, మండల కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు, కొత్తపల్లి మాజీ సర్పంచ్ శ్రీరాములు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన జీఎస్టీ తగ్గింపు వివరాలను వినియోగదారులకు తెలియపరిచేందుకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రెండ్స్ మాల్ లో వినియోగదారులతో తగ్గింపు జిఎస్టి పేర్లతో వస్త్ర కొన్నారా అనే విషయాన్ని వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు.

ధర్మవరం రూరల్ : మండల కేంద్రంలో బుధవారం సూపర్ జి ఎస్ టీ– సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయఅధికారి శ్రీరామ నాయక్,సహాయ సంచాలకులు లక్ష్మా నాయక్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ముస్తఫా, రైతు సేవా కేంద్ర సిబ్బంది, పలు గ్రామాల రైతులు యంత్ర పరికర డీలర్లు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ : ఎస్‌టి తగ్గింపుపై బుధవారం బొమ్మనహాల్‌లో ఎంపిడిఒ విజయభాస్కర్ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రజల అవసరాలు, ఆరోగ్యం, దుస్తులు దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టిని 4 స్లాబులు ఉంటే రెండింటికి కుదించిందన్నారు. ఇకపై 5శాతం, 18శాతం జిఎస్‌టి మాత్రమే అమలులో ఉంటుందన్నారు. ఎలక్ట్రానిక్స్, దుస్తులు, వాహనాలు, తదితర వస్తువుల ధరలు ఏ స్థాయిలో తగ్గాయో ప్రజలకు వివరించారు. ర్యాలీలో తహశీల్దార్ మునివేలు, రెవెన్యూ, ఎంపిడిఒ, సచివాలయ ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు

విద్యుత్ కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలి : సిఐటియు

నిరసనలో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి-రాప్తాడు

విద్యుత్ ఏఈ నిర్లక్ష్యం వల్ల మృతిచెందిన కార్మికుడు ఎస్‌కె.బషీర్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, ఏఈని విధుల నుంచి తొలగించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక విద్యుత్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మన్నీల రామాంజనేయులు మాట్లాడుతూ మండలంలోని హంపాపురం గ్రామ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కెవి లైన్ విద్యుత్ కాంట్రాక్టర్ అల్లు గోపాల్‌నాయుడు, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల మృతి చెందిన వలస కార్మికుడు ఎస్‌కె.బషీర్ కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని గత సోమవారం ఎస్ఈ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. అయితే కార్మికుని కుటుంబానికి ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా, న్యాయం చేయకుండా ఎస్ఈ ఏఈని సస్పెండ్ చేసి చేతులు దులుపుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇకనైనా విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి కార్మికుని కుటుంబానికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని, కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టి అరెస్టు చేయాలని, వారంలోపు ఏఈని విధుల నుంచి తొలగించాలని కోరారు. లేనిచో సిఐటియు ఆధ్వర్యంలో ఎస్ఈ ఆఫీస్ వద్ద పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, సిఐటియు మండల నాయకులు పోతులయ్య, బ్రహ్మయ్య, ప్రతాప్, లక్ష్మన్న, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

ముగిసిన ఒకేషనల్ ఇంటర్న్‌షిప్ శిక్షణ

ప్రజాశక్తి -కళ్యాణదుర్గం రూరల్

వృత్తి విద్య శిక్షణ(ఇంటర్న్‌షిప్)లో భాగంగా సెట్టూరు మోడల్ స్కూల్ విద్యార్థులు పది రోజుల శిక్షణకు వెళ్లారు. అందులో భాగంగా స్థానికంగా ఉన్న ఎలక్ట్రానిక్ షాపులు, కళ్యాణదుర్గం సబ్ స్టేషన్, బ్యాంకుల్లో పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు శిక్షణ పొందారు. శిక్షణకు సంబంధించి ఒకేషనల్ లెక్చరర్స్ వినోద్ కుమార్, మహేష్ మాట్లాడుతూ ఈ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం ఎపి సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జరిగిందన్నారు. శిక్షణలో భాగంగా విద్యార్థులు ఎలక్ట్రానిక్, ఐటీ ట్రేడ్‌లలో అనేక అంశాల్లో మెలకువలు నేర్చుకున్నారన్నారు. విద్యార్థులు ప్రాక్టికల్‌గా అనేక విషయాలు తెలుసుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. శిక్షణను ప్రిన్సిపల్ శ్రీరాములు, జిసిడిఒ, ఎంఇఒ శ్రీధర్ పర్యవేక్షించి తగు సూచనలు ఇచ్చారని తెలిపారు.

చెస్‌లో రతనతేజ్ ప్రతిభ

ప్రజాశక్తి-అనంతపురం

ప్రపంచ చదరంగం సమాఖ్య(ఎఫ్ఐడిఇ), అఖిల భారతదేశ చదరంగ సమాఖ్య(ఎఐసిఎఫ్) బుధవారం సంయుక్తంగా విడుదల చేసిన ఫిడే ఇంటర్నేషనల్ రేటింగ్ క్రీడాకారుల జాబితాలో ఏడేళ్ల ఉడుగుండ్ల రతనతేజ్ ప్రతిభ చాటాడు. అండర్–7 ఇంటర్నేషనల్ ఫిడే క్లాసికల్ విభాగంలో తాడిపత్రి పట్టణానికి చెందిన వి.లిఖిత, వి.శివకుమార్ దంపతుల కుమారుడైన వి.రతనతేజ్ 1470 రేటింగ్ సాధించి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. బాలుడు రతనతేజ్ తాడిపత్రి పట్టణంలోని శ్రీవాణి హైస్కూల్‌లో 2వ తరగతి చదువుతున్నాడు. అతడి తల్లిదండ్రులు వస్త్ర వ్యాపారం చేస్తూ కోచ్ సురేంద్రనాథ్ వద్ద శిక్షణ ఇప్పించారు. రతనతేజ్ ఇప్పటికే జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ చాటి బహుమతులు గెలుచుకున్నాడు. రతనతేజ్‌ను ఆల్ అనంతపూర్ చెస్ అసోసియేషన్ ఛైర్మన్ బాలరాజు, అధ్యక్షుడు శివకుమార్, కోశాధికారి కిషోర్ నాయుడు, ఇంటర్నేషనల్ ఆర్బిటర్ ఉదయ్ కుమార్‌నాయుడు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

మెడల్‌తో రతన తేజ్

సమస్యలు పరిష్కరించేంతవరకు నిరవధిక సమ్మె

సమ్మెలో పాల్గొన్న పిహెచ్‌సి వైద్యులు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుల సమస్యలను పరిష్కరించేంతవరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని ప్రభుత్వం ప్రయోగించే ఎస్మా చట్టాలకు, నోటీసులకు బెదరమని ఆంధ్ర ప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుల సంఘం జిల్లా నాయకులు పేర్కొన్నారు. బుధవారం శ్రీ సత్య సాయి జిల్లా వైద్యాధికారి కార్యాలయం ముందు రెండవ రోజు నిరవధిక సమ్మె కొనసాగింది ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు తమ న్యాయమైన డిమాండ్లను తీర్చాలని ప్లే కార్డులను పట్టుకొని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దిలీప్ కుమార్ మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లను తీర్చమని అడిగితే ఎస్మా చట్టాన్ని ప్రయోగించాలని ,నోటీసులు మంజూరు చేస్తామని బెదిరిస్తున్నారన్నారు. పవిత్రమైన వైద్యవృత్తిలో ఉన్న తాము తమ హక్కులను అడిగే ఆస్కారం లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎంతో క్లిష్టమైన సమయాల్లో కూడా వైద్య సేవలు అందించామని కానీ నేడు సమ్మెకు దిగగానే జిల్లా కేంద్రం నుండి డాక్టర్లను పిలిపించి వైద్య సేవలు సజావుగా అందజేస్తామని ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ,ఏరియా ఆసుపత్రులలో వందలు వేల సంఖ్యలో వ్యాధిగ్రస్తులు వస్తూ ఉంటారని

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు

వారికి వైద్యం అందించడానికి విఫలమై ప్రజా ఆగ్రహానికి గురి అవుతారని తెలిపారు. ప్రధానమైన డిమాండ్లు ఐదు ఉన్నాయని, దానితోపాటు మరో 25 సమస్యలు ఉన్నాయని వాటిపై ఒక కమిటీని వేసి ప్రతి మూడు నెలలకు ఒకసారి జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం నిర్వహించి, ఆ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. 29వ తేదీ వరకు విధుల్లోనే ఉంటూ నిరసనలు తెలియజేశామని కానీ ప్రభుత్వం దిగిరాకపోవడంతో 30వ తేదీ నుండి నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నామని ప్రభుత్వం దిగి వచ్చేంతవరకు సమ్మెను విరమించబోమని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి సాయంత్రం వరకు కార్యాలయం ఎదుట బైటాయించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీహెచ్‌సి జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాజేంద్ర, జనరల్ సెక్రెటరీ పుష్పలత ,ఆర్గనైజింగ్ సెక్రటరీ ,డాక్టర్ దిలీప్ కుమార్ తో పాటు జిల్లా నలుమూల నుండి వచ్చిన వైద్యులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం : వైసిసి

ప్రజాశక్తి-హిందూపురం

కార్యకర్తలకు అన్ని విధాల అండగా ఉంటామని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో డిజిటల్ బుక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి కార్యకర్తలు పడే కష్టాలను బాధలను డిజిటల్ బుక్ లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను పక్కనపెట్టి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తోందని విమర్శించారు. కూటమి నాయకుల అన్యాయాలకు, అక్రమాలకు గురైన వైసిపి కార్యకర్త ఆవేదన ఈ డిజిటల్ బుక్ ద్వారా వైయస్ జగన్ మోహన్ రెడ్డికి చేరుతుందని తెలిపారు. డిజిటల్ బుక్ జగన్ కార్యకర్తలకు ఇచ్చిన ఒక రక్ష అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీ, సీనియర్ నాయకులు బాలాజీ మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్లు బలరామిరెడ్డి, జబివుల్లా, కౌన్సిలర్లు షాజియా బాను, రోషన్ ఆలి, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్యశాలలో అందుబాటులో లేని వైద్యులు

పశువైద్యశాలలో ఆవుకు వైద్యం చేస్తున్న కంపౌండర్

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

జిల్లా కేంద్రమైన పుట్టపర్తి ప్రభుత్వ పశు వైద్యశాలలో వైద్యులు లేని కారణంగా రైతులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బుధవారం పలువురు రైతులు తమ పశువుల రోగాలకు వైద్యం చేస్తారని వైద్యుల కోసం గంటల తరబడి ఎదురుచూసిన వైద్యులు రాలేదని రైతులు వాపోయారు. అక్కడ ఉన్న కాంపౌండరే వైద్యం చేసి పంపిస్తున్నారన్నారు. గత ఏడాది నుంచి తమ పశువులకు రోగాలు వస్తే ఆసుపత్రికి తీసుకొస్తున్నామని ఎప్పుడు కూడా ఇక్కడ వైద్యులు కనబడడం లేదని విమర్శిస్తున్నారు. కాంపౌండర్ ఇచ్చే వైద్యమే గతి అన్నారు. లక్షల రూపాయలు పెట్టి ఆవులు కొన్నామని, వాటికి రోగాలు వస్తే చూసేవారు లేరని అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ ఒకవైపు ప్రభుత్వం పాడి రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని చెబుతోందని జిల్లా కేంద్రంలోనే వైద్యులు నిర్లక్ష్యంగా విధులకు డుమ్మా కొట్టడం దుర్మార్గమని అన్నారు. రైతులు తమ పాడి పశువులు, గొర్రెలు, మేకలు తదితర జీవాలను ఆసుపత్రికి తీసుకొని వచ్చి ఇక్కడ వైద్యులు లేకపోవడంతో కాంపౌండర్ వైద్యంతోనే సరిపెట్టుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రైతులు పక్షాన ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

ఏటా డీఎస్సీ : మంత్రి సవిత

నూతన ఉపాధ్యాయులతో మంత్రి సవిత

ప్రజాశక్తి-పెనుకొండ

కూటమి ప్రభుత్వం ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహించాలని నిర్ణయించిందని, బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తాము కూడా ప్రతి సంవత్సరం ఉచిత డీఎస్సీ శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. పట్టణంలోనిమంత్రి క్యాంపు కార్యాలయంలో ఇటీవల మెగా డీఎస్సీలో పెనుకొండ నియోజక వర్గం నుంచి టీచర్ పోస్టులు సాధించిన 70 మంది అభ్యర్థులను మంత్రి సవిత బుధవారం సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన

నూతన ఉపాధ్యాయులకు సన్మానం

కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. డీఎస్సీ అంటేనే టీడీపీ అని, టీడీపీ అంటేనే డీఎస్సీ అని అన్నారు. వెల్లడించారు. ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామంటూ జగన్ నిరుద్యోగయువతను అయిదేళ్ల పాటు దగా చేశారని విమర్శించారు. 2025 మెగా డీఎస్సీలో టీచర్ పోస్టులు సాధించిన 15,941 మంది అభ్యర్థులకు ఇటీవల సీఎం చంద్రబాబు నియామక పత్రాలు అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. కేవలం 150 రోజుల్లో డీఎస్సీ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేసిన ఘనత మంత్రి నారా లోకేష్ దేనన్నారు. మెగా డీఎస్సీని అడ్డుకోవడానికి వైసీపీ నాయకులు 105కు పైగా కోర్టుల్లో కేసులు వేశారన్నారు. ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీ కోసం బీసీ అభ్యర్థులకు ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా ఆరు వేల మందికి ఉచిత శిక్షణ అందజేశామన్నారు. వారిలో 270 మంది టీచర్ ఉద్యోగాలు సాధించడంపై మంత్రి సవిత ఆనందం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో నూతన టీచర్లతో పాటు వారి బంధువులు, తల్లిదండ్రులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి పల్లె

ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా

ప్రజాశక్తి - కొత్తచెరువు

లో వోల్టేజ్ సమస్య పరిష్కరించి నాణ్యతతో కూడిన విద్యుత్తును నిరంతరం సరఫరా చేస్తామని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తెలిపారు. కొత్తచెరువులోనే బిసి కాలనీలో బుధవారం సాయంకాలం నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ లోవోల్టేజీ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. ఇందుకు కాలనీ ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈ వెంకటేష్ నాయక్, టిడిపి టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, టిడిపి నాయకులు శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, పెద్దన్న, తులసి, రాధా తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

చెన్నేకొత్తపల్లి మండలం బసంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ఆముదాల కుంట వద్ద మంగళవారం రాత్రి దాదాపు 45 సంవత్సరాలు గల గుర్తుతెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ వ్యక్తి గత మూడు రోజుల నుండి బసంపల్లి రైల్వే స్టేషన్ చుట్టూ పక్కల గ్రామాలలో బిక్షాటన చేసినట్లు స్థానికులు తెలిపారు. మృతుని వివరాలు తెలిసిన వారు పోలీసులకు సమాచారమివ్వాలని వారు కోరారు.

చోరీ కేసులో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - ఓబుళదేవర చెరువు

మండల పరిధిలోని చౌడేపల్లికి చెందిన వద్ధురాలు లక్ష్మమ్మ మెడలో బంగారు చైను చోరీచేసిన సంఘటనలో ఇద్దరు నిందితులను బుధవారం అరెస్ట్ చేసినట్లు నల్లమాడ సిఐ నరేంద్ర రెడ్డి, ఎస్ ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు. గత నెల 28వ తేదీన అర్ధరాత్రి చౌడేపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు లక్ష్మమ్మ నిద్రపోతున్న సమయంలో ఆమెను బెదిరించి మెడలో ఉన్న 18 గ్రాముల బంగారు చైను ను దోచుకుని వెళ్లారు. వృద్ధురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు లో భాగంగా బుధవారం మండలంలోని మహమ్మదాబాద్ క్రాస్‌లో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి నుండి 18 గ్రాముల బంగారు చైను స్వాధీనం చేసుకొని కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు పంపినట్లు వారు తెలిపారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి రూరల్ మండలం బ్రాహ్మణపల్లికి చెందిన మురళి అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. మతుని కుటుంబం నిరుపేద కావడంతో టిడిపి నాయకులు అండగా నిలబడ్డారు. గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని టిడిపి నాయకులు చిన్ననాయుడు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-నార్పల

మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన వెంకటేష్ ద్విచక్ర వాహనంపై బుధవారం ఉదయం తోట వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి బయల్దేరాడు. ఆ సమయంలో పొలాల్లో ఉన్న విద్యుత్ మెయిన్ వైరు తెగిపోయి వేలాడుతూ ఉండింది. ఈ విషయం గమనించని వెంకటేష్ అలాగే వెళ్లడంతో చేతికి హై టెన్షన్ విద్యుత్ తీగ తగలడంతో తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలిసిన వెంటనే బంధువులు, స్థానికులు అతడిని హుటాహుటిన అనంతపురం ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు వెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు.

యువకుడు ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-గుత్తి

మండలంలోని టి.కొత్తపల్లి గ్రామంలో బుధవారం ఓ యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆ గ్రామానికి చెందిన తవీంద్రను చిన్నపాటి విషయంపై కుటుంబసభ్యులు మందలిం చారు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన యువకుడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి అపస్మారకస్థితిలో పడి పోయాడు. తవీంద్రను గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రజలకు 'అనంత', 'కాపు' దసరా శుభాకాంక్షలు

ప్రజాశక్తి-అనంతపురం, రాయదుర్గం

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకొనే విజయదశమి పండుగ ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఆకాంక్షించారు. వారు బుధవారం వేర్వేరు ప్రకటనల్లో ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తివంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని తెలిపారు. దుర్గామాత ప్రజలందరికీ సుఖ శాంతులు, సిరి సంపదలు ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు.

పింఛను అందజేస్తున్న నాయకులు

అర్హులందరికీ పింఛన్లు

ప్రజాశక్తి-ఆత్మకూరు

కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లు మంజూరు చేస్తుందని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని టిడిపి మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు తెలిపారు. ఆత్మకూరులో బుధవారం టిడిపి నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. వారు ప్రతి లబ్ధిదారుని ఇంటి వద్దకు వెళ్లి పింఛను మొత్తం అందజేశారు. కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్‌చౌదరి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు వడ్డే నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి నరసింహచౌదరి, బూత్ కన్వీనర్ ఆది అక్కులప్ప, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

బాటసారుల కోసం తాగునీరు ఏర్పాటు

ప్రజాశక్తి-శింగనమల

బాటసారులు, వాహనదారుల దాహార్తి తీర్చేందుకు మండలంలోని శింగనమల క్రాస్‌లో ఏర్పాటు చేసిన తాగునీటి కేంద్రాన్ని బుధవారం ఎంపిడిఒ భాస్కర్ రాయల్ ప్రారంభించారు. ఎంపిడిఒ మాట్లాడుతూ బాటసారులు, వాహనదారుల దాహార్తి తీర్చేందుకు రూ. లక్ష ఖర్చు చేసి బోరు వేయించి మరువ కొమ్మ వద్ద తాగునీటి కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. అలాగే ఉపాధి హామీ కింద పశువులు, పక్షులకు ఉపయోగపడేలా తొట్టి నిర్మాణం చేపడతామని తెలిపారు. టిడిపి సీనియర్ నాయకులు సి.వెంకటేష్ మాట్లాడుతూ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బాటసారులకు తాగునీటి సౌకర్యం కల్పించడం మంచి పరిణామం అన్నారు.

'ఉపాధి' కూలీల సంఖ్య పెంచండి: ఎపిఐ

ప్రజాశక్తి-పుట్లూరు

మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలని ఎపిఐ తులసీప్రసాద్ టిఎలకు సూచించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఎపిఐ మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో ఉపాధి పనులు కల్పించాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఫారం పాండ్లు తవ్వాలని, కూలీలకు కనీస వేతనం రోజుకి రూ. 300 వచ్చేలా అవగాహన కల్పించాలన్నారు. ఇంకుడు గుంతలు, కొత్తగా హార్టికల్చర్ లిస్టు తయారు చేయాలన్నారు. సమావేశంలో ఈసీ అంజనకుమార్, ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లు, బిఎఫ్‌టిలు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు

దసరా సందర్భంగా ఆత్మకూరు మేజర్ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు బుధవారం సర్పంచి వరలక్ష్మి ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. సర్పంచి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివన్నారు. ప్రజలు వారికి ఎంతో రుణపడి ఉంటారన్నారు. వారు లేనిదే గ్రామం పరిశుభ్రంగా ఉండదని, వారు అందిస్తున్న సేవలకు పంచాయతీ నుంచి ఏమి ఇచ్చినా తక్కువే అన్నారు. పండుగ సందర్భంగా చిరుకానుకలు అందుకొని ఇంటిల్లి పాది సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సాదిక్‌వలి, జూనియర్ అసిస్టెంట్ హరికృష్ణ, అటెండర్, సిబ్బంది, పంచాయతీ వర్కర్లు పాల్గొన్నారు.

దుస్తులు అందజేస్తున్న సర్పంచి వరలక్ష్మి

దుర్గానికే తలమానికంలా 'కామర్తి గ్రీన్ మేడోస్'

అహుడా, రేరా అనుమతులతో తొలి గేటెడ్ కమ్యూనిటీ

అన్ని వసతులతో నిర్మాణాలు : కామర్తి చన్నవీరప్ప

సుభాషన కామర్తి గ్రీన్ మేడోస్ ముఖద్వారం

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

రాయదుర్గంలో 'కామర్తి గ్రీన్ మేడోస్' అత్యున్నత ప్రమాణాలతో తొలి గేటెడ్ కమ్యూనిటీని అందుబాటులోకి తెచ్చారు. రాయదుర్గం ప్రాంత వాసి చన్న వీరప్ప సారథ్యంలో దీనిని ఏర్పాటు చేశారు. కామర్తి చన్నవీరప్ప రాయదుర్గంలో పుట్టి, పెరిగి ఉన్నత స్థాయి విద్యాభ్యాసం చేశారు. ఆర్థికస్థితిమంతులుగా వ్యాపారరీత్యా హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. తండ్రి వ్యాపార దక్షత అందిపుచ్చుకున్న ఆయన కుమారుడు కామర్తి హరీష్ స్థిరాస్తి వ్యాపారంలో రాణిస్తూ వ్యాపారవేత్తగా ఎదిగారు. సుభాషన గ్రీన్ ఫీల్డ్స్ ప్రయివేట్ లిమిటెడ్ పేరిట గతంలో శంషాబాద్‌లో ఒకటి, బాలానగర్‌లో రెండు లేఔట్లు వేసి అభివృద్ధి చేశారు. ఎక్కడ ఉన్నా, ఎంత ఎత్తుకు ఎదిగినా సొంతూరిలో అన్ని అనుమతులు, హంగులు, విలాసవంతమైన నివాసాలకు యోగ్యంగా చేయాలనే ఆలోచనతో సుభాషన కామర్తి గ్రీన్ మేడోస్‌ను రూపకల్పన చేశారు. రాయదుర్గం పట్టణంలోని కనేకల్ రోడ్డు మున్సిపల్ పంప్‌హౌస్ రోడ్డు పక్కన 11.65 ఎకరాల్లో 118 ప్లాట్లతో అహుడా, రేరా అనుమతులతో తొలి గేటెడ్ కమ్యూనిటీని అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్లాట్లుగా, కావాల్సిన వారికి నిర్మించి ఇచ్చేలా గ్రీన్ మెడల్స్ నిర్వాహకులు ముందుకు వచ్చారు.

నిబంధనల మేరకు అత్యున్నత ప్రమాణాలు

అన్ని నిబంధనలకు లోబడి అత్యున్నత ప్రమాణాలతో లేఔట్‌ను ఏర్పాటు చేశారు. లేఅవుట్ ముందుభాగం నుంచి చివర వరకు 1.02 కిలోమీటర్ మేర తారు రోడ్డు వేశారు. లోపల 40 అడుగుల మేర ప్రధాన, అనుసంధాన సిమెంట్ రోడ్లు వేశారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా వర్షపు నీటి సంరక్షణ (వాటర్ హార్వెస్టింగ్) చర్యలు చేపట్టారు. భూగర్భ జలాలను పెంచడానికి, నీటి కొరతను తగ్గించడానికి ఈ విధానం తోడ్పడుతుంది. అవెన్యు ప్లాంటేషన్‌లో భాగంగా 1500 మొక్కలను పెంచుతున్నారు. భూగర్భ జల సరఫరా(అండర్ గ్రౌండ్ వాటర్ సప్లై), మురుగు నీటి శుద్ధి కర్మాగారం (సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్) ఏర్పాటు చేశారు. లక్ష లీటర్ల సామర్థ్యంతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించారు. సౌర వీధి దీపాలు, రెండు పార్కులు, ఇండోర్ షటిల్ కోర్ట్, ఇండోర్, అవుట్ డోర్ జిమ్, చిల్డ్రన్స్ ప్లే ఏరియా, పార్టీ హాల్, వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేశారు. ఈ లేఅవుట్‌లో అత్యాధునిక, విలాసవంతమైన భవనాన్ని కామర్తి చన్న వీరప్ప నిర్మించుకున్నారు. విజయదశమి రోజున నూతన ఇంటి గృహప్రవేశం చేయనున్నారు. కామర్తి గ్రీన్ మెడల్స్‌లో నమూనా (మోడల్) భవంతి నిర్మాణాన్ని కూడా విజయదశమి రోజున ప్రారంభిస్తున్నారు.

కామర్తి చన్న వీరప్ప

చన్నవీరప్ప కుటుంబ నేపథ్యం

1987 నుండి 1992 వరకు రాయదుర్గం మున్సిపల్ ఛైర్మన్‌గా టిడిపి తరపున కామూర్తి నీలకంఠప్ప సేవలందించారు. నీలకంఠప్ప సోదరుడే కామర్తి చన్న వీరప్ప. 2000 సంవత్సరం నుంచి 2005 వరకు నీలకంఠప్ప చిన్న కోడలు కామూర్తి అరుణ టిడిపి మున్సిపల్ ఛైర్మన్‌గా ఉన్నారు. రాయదుర్గంలో విద్యాభ్యాసం చేసి ఉన్నత చదువులు అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో, 1966లో మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు.

వెంచర్ వివరాల బోర్డు

విద్యాభ్యాసం అనంతరం నంద్యాల పరిధిలోని పాణ్యం సిమెంట్స్ ప్రొబేషనరీ ఇంజినీర్‌గా వ్యవహరించారు. 1969లో జర్మనీలో సిమెంట్ ప్లాంట్లలో ఆన్ డ్రై ప్రాసెస్‌లో స్పెషలైజేషన్ చేశారు. అడ్వాన్స్ టెక్నాలజీని ఉపయోగించుకుని వెట్ నుంచి డ్రై పద్ధతిలో సిమెంట్ ప్లాంట్లలో బొగ్గు వాడకాన్ని 40 శాతం నుంచి 20 శాతానికి తగ్గించడంలో నిష్ణాతులయ్యారు. అనతి కాలంలోనే పాణ్యం సిమెంట్ జనరల్ మేనేజర్ స్థాయికి ఎదిగి 15 ఏళ్ల పాటు బాధ్యతలు నిర్వర్తించారు. కడప వద్ద బిర్లా కంపెనీకి చెందిన టెక్స్ మ్యాకో సిమెంట్ ప్రాజెక్ట్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్‌గానూ పని చేశారు. తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్‌లో సొంతంగా సోమేశ్వర సిమెంట్ ఫ్యాక్టరీ నిర్వహించారు. తదనంతరం స్థిరాస్తి రంగంలో ప్రవేశించి అంచెలంచెలుగా ఎదిగారు. చన్న వీరప్ప రాయదుర్గం పట్టణంలోని బళ్లారి రోడ్‌లో 5.26 ఎకరాల భూమిని శ్రీ సరస్వతి శిశుమందిర్‌కు విరాళంగా ఇచ్చారు.

అవయవాల దానం

ప్రజాశక్తి - చిలమత్తూరు

మండలంలోని చేన్నేపల్లికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ వార్డ్ మెంబర్ వెంకటేష్ (60) మంగళవారం బెంగుళూరులోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ అయ్యారు. వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనకు వైద్యులు అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. ఈ పరిస్థితిలో కుటుంబ సభ్యులు వెంటేష్ అవయవాల దానానికి ముందుకు వచ్చారు. కిడ్నీ, లివర్‌తో పాటు మరికొన్ని అవయవాలను దానం చేశారు. ఈ అవయవాల ద్వారా కొంతమంది రోగులు కొత్త జీవం పొందారు. మరణానంతరం కూడా ఇతరులకు శ్వాసనిచ్చిన వెంకటేష్ సేవా స్ఫూర్తి గ్రామ ప్రజలకు ప్రేరణగా నిలిచింది.

వెంకటేష్ (ఫైల్‌ఫోటో)

వలస కార్మికునికి నష్టపరిహారం చెల్లించండి

డిప్యూటీ లేబర్ కమిషనర్‌కు సిఐటియు వినతి

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

విద్యుత్ పనులు చేస్తూ మరణించిన కార్మికుని కుటుంబానికి నష్టపరిహారం, ఇతర అన్ని విధాలా సాయం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా డిప్యూటీ లేబర్ కమిషనర్ లక్ష్మీనరసయ్యకు సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం నాడు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ రాప్తాడు మండలం అంపాపురం 33/11 ట్రాన్స్‌కో సబ్ స్టేషన్ పరిధిలో గత నెల సెప్టెంబర్ 20వ తేదీన మన్నీల గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ గోపాల్ నాయుడు, రాప్తాడు మండలం ట్రాన్స్‌కో ఏఈఈ శివప్రసాద్ నాయుడు పర్యవేక్షణలో విద్యుత్ లైన్ మార్పు మరమ్మతు పనులు చేపట్టారన్నారు. ఈ సమయంలో పనులు చేసేందుకు వెళ్లిన పశ్చిమ బెంగాల్ రాష్ట్రం, మాల్దా జిల్లాకు చెందిన కార్మికుడు ఎస్‌కె.బైసీ తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. తీవ్ర గాయాలతో కార్మికుడు చికిత్సలు పొందుతూ గత నెల 26వ తేదీ మరణించాడని తెలిపారు. కార్మికుని మరణానికి కాంట్రాక్టర్ గోపాల్ నాయుడు, విద్యుత్ ఏఈఈ శివప్రసాద్ బాధ్యులన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించి కార్మికుడు మృతికి కారణం అంటూ ఏఈఈ శివప్రసాద్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా సూపరెంట్ ఇంజనీర్ ప్రకటన చేశారని, దీని వల్ల చనిపోయిన వలస కార్మికుడు కుటుంబానికి ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. మరణించిన కార్మికుని కుటుంబానికి విద్యుత్ శాఖ తరపున అన్ని విధాలా న్యాయం చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు స్పందించి మరణించిన కార్మికుడు బైసీ కుటుంబానికి ఉద్యోగుల పరిహార చట్టం, 1923 కింద పరిహారం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి నాగమణి, జిల్లా కార్యదర్శులు మన్నెల రామాంజనేయులు, శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్ పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

కంబదూరు మండలంలోని ఒంటారెడ్డిపల్లి గ్రామంలో సోమవారం పౌర హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ బాలకిషన్ మాట్లాడుతూ సమాజంలో పౌరుని పాత్ర చాలా కీలకమన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన పెంచుకుని సద్వినియోగం చేసుకోవాల న్నారు. హక్కులు, బాధ్యతలు, విధులు సమానంగా స్వీకరించి చైతన్యవంతులు కావాలన్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణను కూడా పౌర హక్కుగా భావించి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో విఆర్ఒలు రమేష్, సంజీవ, హెచ్‌డబ్ల్యూ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దసరా కానుక

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

కంబదూరు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పారిశుధ్య కార్మికులందరికీ బుధవారం సర్పంచి ఎరుకుల పద్మావతమ్మ దసరా కానుక పంపిణీ చేశారు. సొంత నిధులతో దుస్తులు, పండుగ సరుకులు కొనుగోలు చేసి ఇన్‌ఛార్జి ఎంపిడిఒ లీలావతిభాయి చేతుల మీదుగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు పంపిణీ చేశారు.

ఏడాదిలోపు అన్ని చెరువులనూ నింపాలి : కలెక్టర్

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

జిల్లాలో అన్ని చెరువులను ఏడాదిలోపు హంద్రీనీవా నీటితో నింపాలని కలెక్టర్ శ్యాం ప్రసాద్ నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లో నీటిపారుదల శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెరువులను నీటితో నింపడమే గాక నీరు వృథా కాకుండా సంరక్షించాలన్నారు. నీటి సంరక్షణ సంఘాలను ఏర్పాటు చేయాలని చెరువులలో శాశ్వతంగా నీరు ఉండే విధంగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫారంపాండ్స్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో నీటి సంరక్షణ సంఘాలు ఏర్పాటు చేయాలని ప్రస్తుత నీటి నిలువలు ఎంత ఉంది ఎంత మేర నీటిని వినియోగించేది పంటలకు ఎంత నీరు అవసరమన్న వివరాలు తెలపాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ విస్తీర్ణతను పెంచాలని, పంటలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని చెప్పారు. వ్యవసాయ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఈఈ గురుమూర్తి, డీఈ గంగాద్రి, ఏఈ షబానా, డ్వామా ఇన్‌ఛార్జి పీడీ శ్రీలక్ష్మి, హంద్రీనీవా ఎస్ఇ రాజా స్వరూప్, డిఇ మురళి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్యాంప్రసాద్

అధికారులతో మాట్లాడుతున్న డిఇఒ

శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన డిఇఒ

ప్రజాశక్తి-హిందూపురం

డీఎస్సీ 2025లో నియమితులైన 179 మంది ఉపాధ్యాయులకు శిక్షణ నిమిత్తం అవసరమైన భవన సముదాయాన్ని డీఈఓ క్రిష్టప్ప పరిశీలించారు. ఈ డివిజన్ లో పరిధిలో నియమితులైన ఉపాధ్యాయులకు హిందూపురం పట్టణ సమీపంలోని బిట్ ఇంజనీరింగ్ కాలేజీలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 3వ తేదీ నుండి 10వ తేదీ వరకు పరిచయ శిక్షణ ఎనిమిది రోజులపాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ విషయమై శిక్షణా కేంద్రాన్ని డిఇఒతో పాటు సీఎంఓ మాలిక్, ఎంఈఓ లు గంగప్ప, ప్రసన్నలక్ష్మి, శేషాచలం, సి ఆర్ ఎం టి లు, కంప్యూటర్ ఆపరేటర్, ఎంఐఎస్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా డిఇఒ సమీక్ష సమావేశాన్ని నిర్వహించి ఎవరెవరు ఏయే పనులు చేయాలో నిర్దేశించారు.

జిల్లా వ్యాప్తంగా 94 శాతం పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లకు సంబంధించి మొదటి రోజు బుధవారం జిల్లా వ్యాప్తంగా 94 శాతం పంపిణీ జరిగిందని డిఆర్‌డిఎ పీడీ నరసయ్య తెలిపారు. జిల్లాలో 2, 63,987 మంది పింఛనుదారులకు రూ.115.54 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.. మొదటి రోజు కలెక్టర్ శ్యాంప్రసాద్ తో పాటు టిడిపి నాయకులు మున్సిపాలిటీ పరిధిలోని ప్రశాంతి గ్రామ్ లో పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పింఛనుదారులతో కలెక్టర్ మాట్లాడుతూ పింఛను డబ్బులను ఎందుకు ఖర్చు పెడతారని అడిగి తెలుసుకున్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు : ఎస్పీ

ప్రజాశక్తి-హిందూపురం

నేరాలను అదుపు చేయడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ పేర్కొన్నారు. చిన్నపిల్లలు, మహిళలపై జరిగే నేరాలను తీవ్రంగా పరిగణించడం జరుగుతుందని స్పష్టం చేశారు. బుధవారం స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీని ఎస్పీ నిర్వహించారు. తొలుత స్టేషన్ ఆవరణం, స్టేషన్ లోని రిసెప్షన్, లాకప్, మహిళా హెల్ప్ డెస్క్ ,కంప్యూటర్ గది, రైటర్ రూమును పరిశీలించారు. అదే విధంగా వన్ టౌన్ సర్కిల్, పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతి భద్రతల నిర్వహణ ఎలా అమలవుతుందని, గత సంవత్సరంలో స్టేషన్ పరిధిలో ఎన్ని కేసులు నమోదు చేశారు, ఎన్ని కేసులలో నిందితులకు శిక్షలు పడ్డాయి, ఎక్కువగా ఎలాంటి నేరాలు, ఏయే ప్రాంతాలలో జరుగుతున్నాయి, రోడ్డు ప్రమాదాలు తదితర విషయాలపై జిల్లా ఎస్పీ స్టేషన్ అధికారులతో ఆరా తీశారు. అనంతరం పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదయిన హత్యలు, దొంగతనాలు, మహిళలు, చిన్న పిల్లలపై జరిగిన నేరాలకు సంబంధించిన దస్త్రాలను పరిశీలించారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న జనరల్ డైరీ, డ్యూటీ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్ తదితర దస్త్రాలను పరిశీలించి సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. దీనికి తోడు పెండింగ్ కేసుల్లో దర్యాప్తు తీరుతెన్నులు, పురోగతిపై పోలీసు అధికారుల ద్వారా తెలుసుకొని సదరు కేసుల ఛేదింపునకు దోహదపడే దర్యాప్తు విధానాలపై పోలీసులకు ఎస్పీ దిశానిర్దేశం చేశారు. పెండింగ్ లో ఉన్న కేసులను త్వరగా పూర్తిచేయాలని, గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా కేసులలో శిక్షల శాతం పెంచాలని సూచించారు. పోలీసు స్టేషన్ల సిబ్బందితో మాట్లాడి వారి విధులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. వివిధ ఫిర్యాదులతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. మహిళలు, చిన్నారులు, ఫిర్యాదులు ప్రత్యేక దృష్టి సారించాలని, డయల్ 112కు కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం అందించాలని ఆదేశించారు. ప్రజలు సైబర్ మోసాలకు గురికాకుండా వారికి అవగాహన కల్పించి చైతన్య పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కెవి మహేష్, సిఐలు రాజగోపాల్ నాయుడు, ఆంజనేయులు, కరీం, జనార్ధన్, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

గుత్తిలో ఘనంగా ఆయుధ పూజ

ప్రజాశక్తి-గుత్తి

మున్సిపల్ ఛైర్పర్సన్ వన్నూర్‌బీ, కమిషనర్ బి.జబ్బర్ మియా ఆధ్వర్యంలో బుధవారం ఆయుధ పూజ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జి సూర్య ప్రతాప్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా యాదవ్, డిఇఇ హేమచంద్ర కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ మహబూబ్ భాషా, ఎఇఇ లు గోవిందప్ప , హరికిరన్, మెప్మా సిఒ చంద్ర శేఖర్, టిడిపి నాయకులు పవన్ యాదవ్, సుంకన్న వైసీపీ నాయకుడు షఫీ పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని ఫుట్‌బాల్ మైదానంలో గుత్తి ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయుధ పూజ వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో గుత్తి ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సి. వెంకటేశ్వర్లు రెడ్డి, నాయకుడు సత్యనారాయణ రెడ్డి, పిడి దాదా ఖలందర్, కోచ్ ప్రసాద్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి పింఛను మంజూరు

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పట్టణంలోని తొమ్మిదవ వార్డుకు చెందిన చంద్రశేఖర్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. పలుమార్లు పింఛను కోసం దరఖాస్తు చేసుకున్నా మంజూరు కాలేదు. ఈ నేపథ్యంలో ఆ వార్డు కౌన్సిలర్ దుర్గా మంజుల నవీన్ దృష్టికి రావడంతో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, మున్సిపల్ అధికారుల దృష్టికి చంద్రశేఖర్ సమస్యను తీసుకెళ్లారు. చంద్రశేఖర్‌కు పింఛను మంజూరుకు అవసరమైన అన్ని అర్హతలు ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకం కింద రూ.10వేల పెన్షన్ మంజూరు చేసింది. దీంతో బుధవారం దుర్గా మంజుల నవీన్ బాధితుడికి పింఛను అందజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గ నవీన్, ప్రసాద్, సురేంద్ర, అబ్దుల్ అలీం, చంద్రయుడు, వార్డు కార్యదర్శి వెంకటరమణ పాల్గొన్నారు.

సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యం

పింఛను సొమ్ము అందజేస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యమని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అన్నారు. బుధవారం పుట్టపర్తి మండలం కేంద్రం శ్రీ సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద ప్రశాంతి గ్రామం పోస్ట్ ఆఫీస్ వీధిలోని లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తున్నామని, ప్రభుత్వ పథకాల లబ్ధిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లకు సంబంధించి 2,63, 987 మందికి రూ. 115.54 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉదయం 7 గంటల నుండే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సొమ్మును 4,790 మంది సచివాలయ సిబ్బంది అందజేస్తున్నారని చెప్పారు. మొదటిరోజు పింఛను తీసుకోని వారు 2వ తేదీ సెలవు కావడంతో 3వ తేదీ న సచివాలయాల్లో పింఛన్ సొమ్మును పొందవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారంపై ఆర్డీవో ఆరా

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

మండలంలోని పలు గ్రామాల రైతులు భూ సమస్యలపై ఇటీవల ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. దీంతో ఆయా సమస్యలు ఏ మేరకు పరిష్కారం చేశారనే అంశాలపై బుధవారం గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాసులు ఆరా తీశారు. దిమ్మగుడి, పెద్దవడుగూరు గ్రామాల్లో నెలకొన్న భూముల సమస్యలు పరిష్కారం కాలేదని సమాధానం రావడంతో తిరిగి ఆర్డీవో సమక్షంలో వీటిపై చర్చించారు. ఆర్డీవో బాధితులతో సమస్యలు తెలుసుకుని ప్రభుత్వ పరంగా మాపరిధిలో ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కారం చేస్తామని తెలిపారు. అనంతరం ఆయన పలు సమస్యలను తెలుసుకుని పెండింగ్లో ఉన్న పలు దస్త్రాలను పరిశీలించారు. ఆయన వెంట తహశీల్దార్ ఉషారాణి, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

అభివృద్ధి బాటలో ఎడిసిసి బ్యాంక్ : చైర్మన్

కేక్ కట్ చేస్తున్న ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

ఎడిసిసి బ్యాంకు అభివృద్ధి బాటలో పయనిస్తుందని, లక్ష్యాలను అధిగమించడానికి తమ వంతు కృషి చేయాలని ఛైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి ఉద్యోగులు, సిబ్బందిని కోరారు. నగరంలోని ఎడిసిసి బ్యాంకు ప్రధాన కార్యాలయంలో బుధవారం ఛైర్మన్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. గత సెప్టెంబర్ నాటికి బ్యాంకు వ్యాపారం రూ. 2వేల కోట్లు చేసిందని తెలిపారు. అందులో డిపాజిట్స్ రూ. 565 కోట్లు కాగా అడ్వాన్స్ రూ. 1436 కోట్లు అని తెలిపారు. మార్చి-2026 నాటికి బ్యాంకు వ్యాపార లక్ష్యం రూ. 2500 కోట్లు అని తెలిపారు. ఈ లక్ష్యాన్ని అధిగమించడానికి ప్రతి సిబ్బంది తమ వంతు కృషి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో బ్యాంకు సీఈఓ సురేఖ రాణి, డిజిఎం సుఖదేవబాబు, విజయచంద్రారెడ్డి, సీనియర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చదరంగంలో భవ్య సహస్ర ఉత్తమ ప్రతిభ

ప్రజాశక్తి-హిందూపురం

భవ్య సహస్ర

బెంగళూరులో గత నెల 21న జరిగిన నాల్గవ చెస్ అండ్ మేట్ ఆల్ ఇండియా ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్లో పట్టణానికి చెందిన విద్యార్థిని భవ్య సహస్ర ఉత్తమ ప్రతిభ కనబరిచింది. టోర్నమెంట్లో విద్యార్థిని అంతర్జాతీయ ఫిడే చెస్ రేటింగ్ 1427 సాధించింది. విద్యార్థిని ప్రతిభ పట్ల చెస్ కోచ్ ఆరిఫ్ ఉల్లా ఆమెను బుధవారం అభినందించారు. ఫిడే రేటింగ్ చెస్ క్రీడాకారుడి యొక్క బలాన్ని ప్రతిబింబిస్తుందని అనాగ్ర.అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనడానికి ఈ రేటింగ్ ఉపయోగపడుతుందని చెస్ కోచ్ తెలిపారు. అంతర్జాతీయ ఉమెన్ గ్రాండ్ మాస్టర్ కావాలని తన లక్ష్యమని విద్యార్థిని భవ్య సహస్ర తెలియజేశారు.

చిన్నారుల సంరక్షణపై శ్రద్ధ పెట్టాలి

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

చిన్నారుల ఆహార అలవాట్లు, నవజాత శిశువుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని తాడిపత్రి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ సాజిదాబేగం పేర్కొన్నారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని క్రిష్టిపాడులోని అంగన్వాడీ కేంద్రం-2లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సిడిపిఒ మాట్లాడుతూ స్థానికంగా లభించే ఆకుకూరలు, చిరుధాన్యాలతో పోషకాహారం ఎలా తయారు చేసుకోవాలనే అంశాలపై చర్చించారు. అనంతరం పలు రకాల పోషకాహారంతో కూడిన పదార్థాలను పర్యవేక్షించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు నాగరాణి, బి.రమాదేవి, వి.రమాదేవి, అనంతమ్మ, బాలింతలు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి విజ్ఞప్తి ...
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
సెల్ నెం: 94900 99312, 611
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
స్థానిక వార్తల కోసం ప్రజాశక్తి చందా దారులుగా చేరండి. 9490099656, 9490099321 నెంబర్లను సంప్రదించండి.

శ్రీ కలమడి రమణ ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అసోసియేషన్స్ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా ప్రత్యేక అనుబంధం